M. Reg. No. 3153.

9-6-50 శుక్రవారము

ESTD 1930

జమీన్‌రైతు

2 అణా

'THE ZAMIN RYOT' An Andhra National Kisan Weekly, Nellore.

సంపుటి 22	సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు	సంచిక 23

నెల్లూరు జిల్లాబోర్డు సెకండరీస్కూళ్ల ప్రవేశపరీక్షలు

నెల్లూరు జిల్లాబోర్డు అధీనమందుండు అన్ని సెకండరీస్కూళ్లలోను రాబోవు (అనగా 1950—51) సంవత్సర ప్రవేశపరీక్షలు (Admission Examinations) యీ జూలై నెల తే 22, 23 దులలో జరుపబడును. ప్రైవేటుగాగాని – ఎలిమెంటరీ స్కూళ్లలోగాని చదివియుండి సదరుబోర్డు సెకండరీ స్కూళ్లలో ప్రవేశము కోరు విద్యార్థులు ముందుగనే అనగా తే 22-6-50 ది ఉ॥ 9 గంటల లోపుగనే ఆయా స్కూళ్లలో ప్రవేశరుసుము అభ్యర్థికి రు 1/- వంతున చెల్లించి సదరు పరీక్షలకు హాజరు కావలెను — యీక్రింది యంశములలో పరీక్షలు జరుపగడును.

మొదటిఫారము:- తెలుగు - లెఖలు - సామాన్యశాస్త్రము - సాంఘికశాస్త్రము.

రెండవఫారము - మూడవఫారము:- తెలుగు - యింగ్లీషు - లెఖలు - సామాన్య శాస్త్రము - సాంఘికశాస్త్రము.

ప్రవేశపరీక్షల యందుత్తీర్ణులైనవారు లోగడ చదువరుపునకు సంబంధించిన రికార్డు షీట్లను దాఖలుచేయవలయును. సంవత్సరమునకొకసారి ఒకేపరీక్ష జరుపబడును. గాన ప్రవేశము గోరువారు జాగ్రత్తపడవలెను.

నెల్లూరు }
2—6—50 }

యస్. చెంచురామానాయుడు,
జిల్లాబోర్డు ప్రెసిడెంటు.

విజయవాడ విశేషాలు యీవారం చాల ఆలస్యంగా చేరాయి. అందువల్ల భట్టువిచారణ విశేషాలు పూర్తిగా యివ్వలేక పోతున్నందుకు చాతకులు మన్నించవలెను. — సం. జ. రై.

ఆఫీసర్లను మార్చారు-

*

శ్రీ కందుల ఓబులరెడ్డిగారు ఈరోజు (9 తేది) ఎక్స్‌ప్రెస్‌లో కావలివచ్చి విచారణ జరుపుతారని తెలుస్తున్నది.

భట్ విచారణలో రెండవఘట్టం

గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలో కొత్త నామినేషన్లు-తూర్పు పశ్చిమ కృష్ణ జిల్లాలలో అన్ని నామినేషన్లు అంగీకరించి ఎన్నికలు జరపడం-

రాపూరు, గూడూరుకు పాత రిటర్నింగ్ ఆఫీసర్లను ఖాయంచేయడం, కావలి తగాదాను ఓబులరెడ్డి విచారించడం

సంక్షిప్తంగా భట్టుగారు ఢిల్లీకి పోతూ యిచ్చిన తీర్పు:-

గుంటూరు పశ్చిమ గోదావరిజిల్లాలలో కొత్తగా నామినేషన్లను వెయ్యమన్నారు. తూర్పు, పశ్చిమ క్రిష్ణాజిల్లాలలో వచ్చిన నామినేషన్లను అన్నింటినీ అంగీకరించి ఎన్నికలు పెట్టమన్నారు. మద్రాసులో అయిదుసర్కిల్సుకు కొత్తగా ఎన్నికలు జరుపమన్నారు. విజయవాడ రిటర్నింగ్ ఆఫీసరు కొట్టివేసిన 24 నామినేషన్లలో 18 మాత్రమే అంగీకరించమన్నారు. నెల్లూరుజిల్లాలో గూడూరు, రాపూరు రిటర్నింగు ఆఫీసర్లు వెంకటస్వామిరెడ్డి, రంగనాయకమ్మగార్ల నియామకాన్ని ధృవపరుస్తూ జూన్ 10 లోపుగా అక్కడ పిరికి అదులు పనిచేస్తున్న ఆఫీసర్లు తమ రికార్డులు అప్పచెప్పాలని, అలాగాని పక్షములో కొత్త నామినేషనులను పుచ్చుకొని ఎన్నికలు జరిపించవలసిందని ఆదేశించాడు. కావలి తాలూకాలో నియోజకవర్గాల తగాదాలు ప్రధాన కార్యదర్శి శ్రీ ఓబులరెడ్డిగారు పరిష్కరించవలసిందని, సభ్యత్వం వివాదంలో తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు ఓబులరెడ్డిగారికి తమ సభ్యత్వం లిస్టులు అప్పగించవలసిందని కోరారు.

పల్నాడులో కూడా సభ్యత్వం తగాదాను రాష్ట్ర కాంగ్రెసుకు అప్పచెప్పవలసిందని తీర్పు ఇచ్చారు. వారం రోజుల్లో అప్పగించకపోతే రాష్ట్ర కాంగ్రెసులోఉన్న లిస్టుల్ని ఎన్నికలకు ఆధారంగా అంగీకరించమన్నారు. నంది కొట్కూరులోమాత్రం రాష్ట్ర ప్రెసిడెన్షియల్స్ కమిటీని విచారించమన్నారు. పశ్చిమగోదావరిలో కొన్ని హోటళ్ళ గుంటూరు జిల్లాలో చాలాహోటల్ల రిటర్నింగు

మీరు విన్నారా?

ఆంధ్రకాంగ్రెస్ పంచాయితీయెన్నికల వివాదాల విచారణకు నియమింపబడ్డ గోకులభాయ్ భట్ విజయవాడవచ్చి ప్రథమంలో విచారణ సాగించినప్పుడు ఆయనతోకూడా రంగా, ఓబులరెడ్డిగార్లు ఉండడంజూచి, తీర్పు తమకు వ్యతిరేకంగా వుంటుందనేభయంతో భట్‌ను రంగా ముద్రవేశారని, అతిర్వాత తిరిగా ఢిల్లీకిపోయి తిరిగివస్తూ, మద్రాసులో రాష్ట్రపతి శ్రీ పట్టాభిని సందర్శించి "భట్టు తీర్పు ప్రతికూలంగా వస్తే సహించరాదు" అనే సంకేతాన్ని తీసుకొని వచ్చి వచ్చాకనే యీయన విచారణసరళి మారిందని, ఆయనతీర్పు మంత్రివర్గానికి అనుకూలంగా వుండగలదని కొందరు అనుకొన్నారని, తీరా రెండవసారి విచారణప్రారంభించి, తీర్పుచెప్పేటప్పటికి యిరువర్గాలవారి ముఖాల్లో సంతోషము, విచారముకూడా ప్రత్యక్షమైనాయని విజయవాడ వెళ్లి, విచారణ తతంగమంతా పర్యాలోకించి, తిరిగివచ్చిన కాంగ్రెస్‌నాయకులు అనుకొంటుండినారట.

* * *

కలెక్టర్ మలయప్పన్ మార్పు సందర్భంలో, తానొక టీపార్టీ ఇచ్చుటకు అవకాశం కల్పించాడనే కృతజ్ఞతతో చిన్నయ్య 'టీ' యిస్తే, నా మాటపోనీ, యితరుల పలుకుబడికికూడా అంత లొంగడేమోలే అనే ఆత్మసంతృప్తితో కాలీల పేరుతో రాఘవయ్య పెద్ద వీడ్కోలు సమ్మానం జరిపితే, రాజకీయ బాధితులకు భూప్రదానంలో క్రొత్త కలెక్టరుకు మార్గదర్శకంగా పాతకలెక్టరు



మలయప్పన్‌కు వీడ్కోలు

తానువచ్చి పుట్టిన మాసాల గారమంత కాలం కల్పించుటకు బొమ్మ ప్రభృతి కాంగ్రెస్ వర్కర్లు 'చిరుతిండి'పార్టీ ఏర్పాటుచేస్తే, ఎలాటి అభ్యంతరమూ లేకుండా అంతపెద్ద ఆర్. యస్. యస్. ఆఫీసర్ల ట్రెయినింగ్ క్యాంపుకు పర్మిషన్ యిప్పించిన ధర్మప్రభువనే ఆనందంతో విస్సా రాజగోపాలరావుగారు మలయప్పన్‌కు 'టీ'పార్టీ యిచ్చుంటాడని కోమలవిలాస్ కార్మికుల్లో 'అతిరహస్యంగా' గుసగుసలాడుకొంటుండినారట.

అంటే అన్ని పక్షాలను పిలిచి దట్టాదని, కాంగ్రెసుకు, కమ్యూనిస్టులకు, సోషలిస్టులకు, అల్లరిమూకకు అందరికీ అతిప్రియమైనట్టున్న మాటంటే 'టిఫిను కొట్టు' గారు ముసిముసి నవ్వులు నవ్వుకున్నదట.

—పుకార్ పురుషుడు.

జిల్లాలోని అన్నివర్గాల ఆదరాభిమానములను చూరగొన్న కలెక్టర్ మలయప్పన్ గారికి 5,6,7 తేదులలో వీడ్కోలు సభలు, విందులు ఘనంగా జరిగాయి.

5 తేది 4.30 కు జిల్లా వ్యవసాయ కూలి కాంగ్రెస్ మలయప్పను, కొత్త కలెక్టరు కోగపుగార్లను సమ్మానించి 'టీ' పార్టీ యిచ్చారు.

6 గంటలకు పుల్కార్ బాపయ్యనాయుడి హాస్టల్లో కూలీల తరఫున రాఘవయ్యగారు పెద్ద వీడ్కోలుసభ ఏర్పాటుచేసిరి. రాఘవయ్య, మరుపూరు కోదండరామిరెడ్డి, హనుమంతురావు, శ్రీమతి రేమ శ్రీరంగం, అన్నపూర్ణమ్మ ప్రభృతులు, మలయప్పన్‌గారు జిల్లాకు చేసిన సేవను గూర్చి ప్రశంసిస్తూ, క్రొత్త కలెక్టరుకు స్వాగతమిచ్చిరి. కోగప్పగారు తాను మలయప్పన్‌గారి త్రోవనే నడువగలనని హామీయిచ్చిరి. మలయప్పన్‌గారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆజ్ఞలను నిర్వర్తించడంతప్ప తానేమీ అధికంగాచేయలేదని, ప్రతిఒక్కరు రాజేంద్రప్రసాద్ రాజ్యాంగ పరిషత్తులో చెప్పిన "భారత రాజ్యాంగం భాగ్యవంతులను, మరీ భాగ్యవంతులుగా, పేదవారిని నిరుపేదలుగా చేయుటకు నిర్మించబడలేదు" అన్న పలుకులు గుర్తుంచుకోవాలని, కూలీలు ఆరాచకవాదుల వలలో పడకుండా, ప్రభుత్వ పూర్వేర్యలకు అనుగుణంగా నడచుకోవాలని సలహాయిచ్చిరి.

7 తేది ఉదయం జిల్లాకాంగ్రెసు వర్కర్లు కో ఆపరేటివ్ బ్యాంకిలో కాఫీ ఫలహారం విందుచేశారు. కె. యల్. నారాయణరావు, బొమ్మ శేషురెడ్డిగారలు మలయప్పన్ అధికారిగాక, ఒక ప్రజాసేవకుడుగా ప్రజలలో మెలగాడని ప్రస్తుతించారు.

7 తేది సాయంకాలం విస్సా రాజగోపాలరావుగారు 'టీ' యిచ్చారట. —మా.వి

వసంతలాడ్జి * మండపాలవీధి - నెల్లూరు

మిలిటరీ భోజనశాల

రుచికరమైన వంట – పండుకొనుటకు మంచివసతి – అన్ని సౌకర్యాలతో క్రొత్తగా ప్రారంభించాము. ఒక్కసారి విచ్చేయండి.

కోడిపలావు ప్రతి ఆదివారం తయారు చేయబడును.

— చంద్రారెడ్డి.

ప్లానింగుపద్ధనే మంత్రి మనకూ వద్దు —

కాని క్రొత్తమంత్రి, ప్రభుత్వముకూడా మత్తాయి విధానాన్ని మార్చి, క్రొత్త విధానాన్ని ప్రవేశ పెడితే మేలు

మత్తయిస్థానే చింతామణిదేశముఖ్ ఆర్థిక మంత్రి కావచ్చును. డాక్టర్ జాన్ మత్తాయికి మించిన ప్రతిభ ఆర్థికరంగంలో దేశముఖ్ గారికి వున్నదని అంటున్నారు. బొంబాయి ఆర్థిక ప్రణాళిక (టాటా – బిర్లాప్లాన్) నిర్మాతలలో ప్రముఖుడు మత్తయి. రిజర్వుబ్యాంకు గవర్నరుగా, దేశీయ ఆర్థికవ్యవహారాల పరిశీలనను ప్రతిసంవత్సరం ప్రజలకు ఎరుకపరచడం సాంప్రదాయం చేసినవాడు చింతామణిదేశముఖ్. ఇంటారంలో. అంతర్జాతీయ ఆర్థికసంస్థలలో, ప్రపంచమహాసభలలో దేశముఖ్ చర్చలు ప్రఖ్యాతి గన్నవి.

అందుచేత ఒకమేధావిస్థానే ఇంకొక మేధావి రావడంవరకేగా లేక ఈ మార్పులో అంతర్యం ఇంకేమైనా వున్నదా?

సాధారణంగా మంత్రి రాజీనామా యిస్తే (గ్యాడ్గిల్ రాజీనామా చేసినట్లు) ఒకప్రకటన కారణాలు వివరంగా తెలిపేటట్టుచేయడం మామూలు. కాని మత్తయి అవిధంగా ప్రకటించక, మూకమ్మడిగా రెండుమూడు కారణాలు తెలుపవేశాడు.

ఒకటి: ప్లానింగ్ కమీషన్ నియామకం ఇష్టం లేదు. రెండు: ప్రభుత్వవ్యయంలో దుబారా మూడు: ఇండో–పాక్ సంధికప్పకపోయినప్పటికీ

> **లోకాభిరామాయణం**
>
> ★
>
> ముండి జగన్నాథం

విశేషించి దేశానికి నష్టం కలిగించేపని చేయడం.

ప్లానింగుకమీషన్ ఈ సమయంలో పనికి రాదనీ, పారిశ్రామికులను అది బెదరగొడుతుందనీ మత్తయి అభిప్రాయం. ఆహారంమీద, వస్త్రంమీద కంట్రోల్సు తీసివేయరాదని దేశముఖ్ అభిప్రాయపడెను. అట్టి అభిప్రాయాన్ని లెక్కచేయక భారతసర్కార్ కంట్రోల్సు తీసివేసింది. విధిలేక తిరిగి కంట్రోల్సును పెట్టవలసి వచ్చింది. అందుచేత సర్కారువారు కొంతప్లాను చేయవలసిన అవసరంవుందని గ్రహించేవాడే కొత్త ఆర్థికమంత్రి.

అయితే పరిశ్రమలను ప్రభుత్వపరం చేయడం దేశముఖ్ అంగీకరించడు. డివిడెండ్లను పరిమితం చేయడం అంగీకరించడు.

ప్రభుత్వవ్యయంలో లోగడ మత్తయి చెప్పినట్లే ప్రధాని నెహ్రూ విశ్వాసం, దుబారా ఖర్చును ఆధారంలేనిది అని ఆ జాబ్ తెలియచేసినాడు.

ఇండో–పాక్ సంధివిషయంలో అభిప్రాయభేదం రాజీనామా తరువాతనే కలిగించేకాని, అంతకు మునుపు కలిగించినాడు.

ప్లానింగ్ వద్దనే మంత్రి మనకూ వద్దు. కాని కొత్తమంత్రి, ప్రభుత్వముకూడా మత్తయివిధానాన్ని మార్చి, కొత్త విధానాన్ని ప్రవేశపెడితే మేలు—

త్యాగబుద్ధి - ఆర్థికసమానత్వం - ధనాఢ్యుల ఆస్తిహక్కులను తగ్గించడం – ఈ సూత్రత్రయం పైన ఆధారపడితేనే, ప్రణాళిక (ప్లానింగ్) నెగ్గుతుంది—

పెట్టుబడిదారులను సంతృప్తిపరచే విధానం ద్వారా ఇంతవరకు పనులు నెరవేరలేదు. వారికి విశేషలాభం వచ్చిందిగాని, దేశ పారిశ్రామిక అభ్యున్నతి జరగలేదు; ప్రజల అవసరములు తీరలేదు.

ఆపద్ధతినిమార్చి, కొత్తపద్ధతిని ప్లానింగ్ కమిషన్ అవలంభిస్తుందో లేదో చూడవలెను.

★

త్యాగబుద్ధి, ఆర్థికసమానత్వం, ధనాఢ్యుల ఆస్తి హక్కులను తగ్గించడం యీ సూత్రత్రయంపైఆధారపడితేనే ప్లానింగ్ నెగ్గుతుంది

సర్రే అనే పట్టణంలో బ్రిటిష్ లేబర్ ప్రభుత్వ ప్రముఖులు తమ బృందంలోని ముఖ్యులతో గూడి, ముందుగతినిగూర్చి చర్చించినారు. పార్లమెంటులో లేబర్ మెజారిటీ బహుస్వల్పం. మొన్నటి ఓటింగులో పక్కాల్లు-మధ్యమవర్గ ... ...



రాజీనామాయిచ్చిన ఆర్థిక మంత్రి
జాన్ మత్తయ్

సాగించవలెనా లేక ఆపుచేయవలెనా? లేబర్ కేతనములను యింతవరకు హెచ్చింపులేకుండా చేసిన విధానమునే ఇకమీదకూడా అనుసరించవలెనా? లేక కొంత హెచ్చింపుకు అవకాశమీయవచ్చునా?

... సాంప్రదాయపద్ధతుల పర్యవసానం మున్ముందుగాని తెలియదు.

★

చిన్న ప్లానులుగాగా ఈపరిష్టాను ఒకటి తయారైనది, దానిపేరు పెసో ప్లానట. (PESO)

ఫిలిప్పైన్సు, ఇండోనేసియా, థాయిలాండ్, ఆస్ట్రేలియా, సింహళం, పాకిస్తాన్, భారత్ దేశాలుకలిసి ఫిలిప్పైన్సుదేశంలో బాగ్యో అనే పట్టణంలోకూడి పరస్పర ఆర్థికసహాయం చేసుకునేవిధానం, (కమ్యూనిస్టువ్యాపకాన్ని ఎదుర్కొనే విషయం-ఇది రహస్యం) చర్చించినవి. రక్షణవిషయమైకూడా ఒడంబడికలు కుదిరినవి.

ఐతే ఈ పెసో ప్రత్యేకరాజ్య కూటంగాదట. మిలిటరీ సన్నాహాలేమీ లేవట.

ఈసభకు పాకిస్తానా ప్రతినిధులను పిలిచినారు. బర్మాగల్గినవారై, ఆప్రతినిధులు ఎవ్వరూ రాలేదు.

ఈ సభలో పాల్గొన్న రాజ్యాలు కేవలం సహాయం పరస్పరం కట్టుబాటుగా చేసుకొనేందుకుమాత్రమే బాగ్యోలో చేసినమాట నిజమైతే, రూపులేకుండాపోయిన పాత రైతాతో ఏమిపని?

కాటిపెట్టు ముందు లెక్కలావురా అంటే రూపి గడ్డికోలకు అన్నట్లున్నది.

★

అమెరికాలో కాంగిరాదులు 27 గురు ప్రముఖులు, 18 మంది స్త్రీలు తాము ఈ సంవత్సరం ఇంకొంతటిప్ప తెల్పించడం లేదని తెలియజేశారు. హైడ్రోజన్ బాంబు తయారీకోసమే, దూరజలాలను వద్దంటపెట్టేటందుకు, తాము ఇప్పుడు ...

వారికి సహాయంచేయడం ఇష్టంలేదని వారు తెల్పినారు.

ఇది థోరిథోరో సాంప్రదాయం. థోరో గాంధీజీకి ఇష్టుడు- ఒక విధంగా గురుతుల్యుడు. టాల్స్టాయ్- థోరో- గాంధీవంటివారు ప్రపంచములలో పూజ్యపురుషులు!

★

లంకా ద్వీపంలో కాండీ అనే నగరంలో ప్రపంచ బౌద్ధ మహాసభ జరిగింది. అందుకు అంబేద్కర్ హాజరైనారు. ఎంతవరకు పవిత్రమైన బుద్ధమతం పరిశుద్ధంగా వుంటో చూడవలెననేకుతూహలంతో అక్కడకువచ్చినట్లు తెలియచేశాడు. తాను బుద్ధమతస్థుడు కానప్పటికీ, అక్కడకు రావడంలో విశేషం వున్నదని కూడా చెప్పినాడు.

ఏమిటి ఆ విశేషం? బుద్ధమతం బాగుందని అంబేద్కర్ భావిస్తే, హరిజనులను అందులో చేరవలసిందని ఆయన ప్రబోధించవచ్చును.

ఇంతలోనే అందుకు విరుద్ధంగా అన్నట్లుగా నాగపూర్లో జరిగిన హరిజన మహాసభకు అధ్యక్షతవహిస్తూ, చెన్నరాష్ట్ర శాసనసభ స్పీకర్ శివషణ్ముగం "మతం మార్చరాదు" అని నొక్కి వక్కాణించినాడు.

హరిజనవాడలలో వుండే క్రైస్తవసోదరులు హరిజనులకంటే భిన్నంగా ఇతరుల చేత చూపబడడంలేదు. గ్రామాలలో వుండే క్రైస్తవసోదరులు మైనారిటీగావున్నారు. కొన్ని సంవత్సరాలలో కంటికి కనబడని లేవడరై చిక్కుల పాలైవున్నారు.

అమెరికాలో నీగ్రో క్రైస్తవులని హరిజన సోదరులు మరువరాదు. మతంకన్నా సాంఘికస్థానం ప్రధానంగా పరిగణించబడే రాజ్యాలలో అంబేద్కర్ తలంపు మంచిదేకావచ్చు. కాని, రాజకీయ్యాపారం ప్రధానంగా ఎంచే సర్కారీ రోజులలో మతం మార్పులు లాభకారియా అని ఆలోచించవలెను.

ప్రపంచం మొత్తంమీద పరపీడన పరాయణత్వం ఏదో ఒకరూపంలో వుండనే వున్నది. పీడించబడిన వారు కలుపుమంది అన్యమార్గం అన్వేషించడం సహజం.

హరిజనసోదరులు మంచిచెడ్డలు విచారించుకొని కర్తవ్యాన్ని నిర్ణయించుకోవడం మంచిది.

★

సత్యంవద, ధర్మంచర అనేమాటలు పర్యాయ వింటూనే వున్నాం. ఐతే నిజమేదీ, అబద్ధమేదీ అని తెలుసుకునే మార్గం లేక అబద్ధాలకోర్లు అనేకులు తప్పించుకు తిరిగినారు.

ప్రస్తుతం అబద్ధాలు కనిపెట్టేయంత్రం వున్నది. అమెరికా సి. ఐ. డి. శాఖవారు దీనిని ఉపయోగించి, ఇటీవల బ్రిటన్లో అటం రహస్యం వెల్లడిచేసినందుకు శిక్షింపబడినఫూక్స్ (Fuchs) అనే సైంటిస్టు సాక్ష్యాన్ని పరీక్షచేయబోతున్నారట. పరీక్షలో అతడు చెప్పింది నిజమని తేలితే, శిక్షలో కొంత రద్దు చేయబడవచ్చునని ఆశ. ప్రస్తుతం అతడి శైలు శిక్ష 14 సంవత్సరాలు.

★

బెర్లిన్ (జర్మనీ) లో జరిగిన కమ్యూనిస్టు యువజన ప్రదర్శనంతోబాటు, రష్యనుల కల్లోలం పుట్టిస్తారనే ఉద్దేశంచేత అమెరికన్–బ్రిటిష్ ఫ్రెంచి మిలిటరీ పటాలాలు, అవసరమైన వర్యవహ, సిద్ధమైనవి. కల్లోలం జరగలేదు.

తయారయింది

జమీన్దారీ రద్దుచట్టము

(శిస్తు తగ్గుదల చట్టంతోకలిపి)

వ్యాఖ్యాత

శ్రీ ఆర్. వెంకటసుబ్బరావుగారు

[మద్రాసు హైకోర్టువకీలు]

ప్రతి రూ. 1-0-0 ః పోస్టుఖర్చు ప్రత్యేకం

కావలసిన

జమీన్ రైతు – నెల్లూరు

మద్రాసు మంత్రులపై ఆరోపణలు: రాజేంద్రప్రసాద్ తీర్పు

విజయవాడ మునిసిపల్ మార్కెటు: సైలెంట్ వ్యాలికోలు

కొందరు మద్రాసు మంత్రులపై పరిశీలకులు మోపిన ఆరోపణలపై రాజేంద్ర ప్రసాద్ తీర్పు పూర్తిపాఠాన్ని మాలవరకు మా పాఠకులకు అందజేశాము. స్థలాభావంచేత అది రెండు భాగాలు యివ్వలేకపోయాము. ఈ వారంతో యీతీర్పు పూర్తవుతుంది. ఇందులో విజయవాడ మార్కెట్ విషయం చంద్రమౌళిగారిపై మోపబడిన ఆరోపణ, సైలెంట్ వ్యాలీ కాలు విషయంలో పరిశీలకం పంతులపై మోపబడ్డ లంచం ఆరోపణ రాజేంద్ర ప్రసాద్ వివరంగా చర్చించి త్రోసివేశారు.

—సంపాదకుడు.

విజయవాడ మునిసిపాలిటీ కేసు

విజయవాడ మునిసిపాలిటీ కేసు ఈ క్రింది విధంగా వున్నది.

విజయవాడ మునిసిపల్ మార్కెటులో రుసుము వసూలుచేయు అధికారాన్ని బహిరంగ వేలము ద్వారా శ్రీ డి. వెంకటేశ్వర్లుగారికి 1.4.41 తేది నుండి మూడేండ్లవరకు కాలంకు యివ్వబడినది. ఈ మూడేళ్ళలోపుగా కంట్రోలుఆర్డరు అములుకు రావటంచేత కాలం ముగిసినతర్వాత మరలా బహిరంగవేలములో మార్కెటును లీజుకు (కాలంకు) ఆ మ్మ డా ని కి అవకాశంలేకుండా పోయింది. 1.4.44 తో అయిపోయినట్టి లీజును యింకొక సంవత్సరంపాటు పొడిగిస్తూ 4.4.44 తేది మునిసిపల్ కౌన్సిల్ ఒక తీర్మానం చేసింది. శ్రీ సుబ్బరావు అను ఒక మునిసిపల్ కౌన్సిలరు, మునిసిపల్ కౌన్సిల్‌కున్నూ, లీజు అధికారాన్ని పొందిన వెంకటేశ్వర్లుకున్నూ వ్యతిరేకంగా సైవోర్కొనబడిన మునిసిపల్ తీర్మానం న్యాయబద్ధమైనదికాదని ఆక్షేపిస్తూ కేసుపెట్టాడు. తదనంతరం గవర్నమెంటు మద్రాసు "వాల్ కనిడెంటల్ బిల్డింగ్ రెంట్ కంట్రోల్ ఆర్డరు"ను సవరించింది. ఆ సవరించడంవల్ల లోకల్ బోర్డుల స్వాధీనంలోవున్న మార్కెట్లకు "రెంట్ కంట్రోల్ ఆర్డరు" అన్వయించదు; మరియు మార్కెట్లలో రుసుమును, అద్దెను వసూలుచేసే అధికారాన్ని బహిరంగవేలముద్వారా కాలంకు ఇచ్చుకోవచ్చు. ఈ సవరణను ఆధారంగాచేసికొని కౌన్సిల్ 27-4-45 తేదిన చేసిన తీర్మానంలో శ్రీ వెంకటేశ్వర్లుకు ఇచ్చిన లీజును రద్దుచేసి, అతనివద్ద నుండి మార్కెటును కమీషనరుగారు స్వాధీన పరచుకొనుటకు అధికారాన్ని దత్తంచేసింది. లీజు అములులోవున్న కాలంలోనే కౌన్సిల్ మార్కెటును తమ స్వాధీనంలోకి తెచ్చుకోవలెనని చేసిన ప్రయత్నాలను కమీషనర్ విఫలం చేశాడు. అతనినిర్ణయ సబ్‌కోర్టులో ఒకి అపీలు చేయబడింది. కాని ప్రభుత్వం న్యాయవాదులను సంప్రదించి, కౌన్సిలుతో, వారు పెట్టిన కేసును ఉపసంహరించుకోమని 24-1-46 న సలహా యిచ్చింది. అవిధంగానే కేసు ఉపసంహరించబడి 18-1-47 తేది మార్కెట్లు కౌన్సిలుచేత స్వాధీనం పెట్టుకొనబడినవి. శ్రీ సుబ్బరావు దాఖలుచేసిన కేసులో 'డిఫెన్సు'ను, 6-4-48 న మునిసిపల్ కౌన్సిల్ ఉపసంహరించుకొన్నది. అంతేగాక యుకొక తీర్మానంలో 1-4-45 నుండి 18-1-47 వరకు మార్కెటును అధికార రహితంగా తిన స్వాధీనంలో పెట్టుకొన్నందుకు మునిసిపాలిటీకి కలిగించిన నష్టానికిగాను మూడు రు 70 వేలకు శ్రీ వెంకటేశ్వర్లు పైన దావా వేయుటకు నిర్ణయించింది. ఈ తీర్మానాన్ని నెరవేర్చవలసినదిగా ప్రభుత్వ కార్యదర్శి 12-4-48 తేదీగల మెమో ద్వారా కమీషనరును కోరినాడు. స్థానికస్వాపత్తి మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారి నిర్ణయించిన మీదట, ఆయన తాము తిరిగి వచ్చేవరకు దావా వేయకుండా నిలుపవలసినదిగా కొద్దికాలంక్రింది కౌన్సిలుకు వ్రాసినాడు. ఏప్రిల్ 1948 తాము మద్రాసునుండి వచ్చిన తరువాత దావా వేయుటకు నిర్ణయించినట్లు కౌన్సిలుకు తెలియజేశారు. ఈ విషయమై కౌన్సిల్ ఏప్రిల్ 1948 నెలలో ఒక తీర్మానం చేసింది. ఈ తీర్మానం ప్రకారం దావా వేయుటకు ముందు ఈ విషయమై ఒక రాజీ ప్రయత్నం చేయుటకు కౌన్సిల్ ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ రాజీ ప్రయత్నం చేసినట్లు కాని, రాజీ ప్రయత్నం ఫలించినట్లు కాని కౌన్సిలుకు ఎటువంటి రిపోర్టు చేయలేదు

కమ్యూనిస్టు దురాగత నిరోధక సంఘముల నేర్పరచండి!

ఫలుప్రాంతములనుండి కమ్యూనిస్టు దురంతాల నుండి ప్రజల రక్షించుటకు పంపబడు పోలీసు దళాలే అవాలోచితముగా విచక్షణారహితంగా ప్రజలను, అందునా పేదలను కష్టాల పాలుచేస్తూ దెబ్బలకు, దుర్భాషలకు గురిచేస్తున్నారనే రిపోర్టులు రాష్ట్ర కాంగ్రెసుకు చేరుతున్నవి. స్వంత యిండ్లు, సంసారాలు వదలుకొని రాత్రి, పగలు కాలంలో నూతన ప్రజలమధ్య, ప్రాణములకు తెగించి ప్రజలను రక్షించుటకై వస్తూవుండే పోలీసు దళాల కష్టాలు మానసిక ప్రవృత్తి యెడల యీసంఘము ఉదారంగా వుండాలనే కోర్కె గలదు. వినను వారు నియమబద్ధులైయుంటూ, ప్రజలను శ్రేమించుచూ, అందునా పేద ప్రజల యెడల ప్రత్యేకశ్రద్ధచేస్తూ, ఉదారత విశ్వాసము, సభ్యతా ప్రవర్తనద్వారా ప్రజా సామాన్యపు ఆదరాభిమానాల సంపాదించుకొంటుంటేనే మన ప్రభుత్వాన్ని పోలీసు వారందరికి సునమంత్రులు పోలీసు ఆఫీసర్లు తెలియజేయుచుండవలెను.

ప్రజలుకూడా, తమ తమ గ్రామాలకువచ్చి తాత్కాలిక నివాసములందెన్నో యిబ్బందుల కోర్చి. ప్రాణాలకు తెగించి తమ్మురక్షించి, తమ పౌరసత్వపు హక్కుల ననుభవించు సౌకర్యముల కల్గించుటకై కృషిచేస్తున్న యీ పోలీసు దళముల యెడల ఉదారులై అభిమానం చూపెట్టుచు కొలది పాటి పొరపాటులను లెక్కించక, వారికి సాధారణ భోజన నివాస సౌకర్యాలు కలిగించుట ద్వారానూ, సంఘ విరోధులను వారిదృష్టిపథ్యలకు అణచుటలోను పోలీసులతో సంపూర్ణ సహకారము చేయవలెనని గోరుచున్నాము.

గ్రామ రక్షణ దళాలు నిర్మించుటలో పేద భాగ్యవంతులు పెద్ద చిన్న కులాలనే భేదములు కలయొత్తనివ్వక యువకులనందరిని చేర్చు

—:0:—

కమ్యూనిస్టు దౌర్జన్యాలనుండి ప్రజల రక్షణకు ఆంధ్ర కాంగ్రెస్ సంఘ సూచన

—x—

కొనవలెను.

కమ్యూనిస్టులైన వారిని, ఆ కమ్యూనిస్టులకు తోడగుచున్న వారిని కమ్యూనిస్టు సానుభూతి పరులను ఏ పరిస్థితులలోగాని రక్షణ దళాలలో చేరనివ్వరాదని, గ్రామస్తులకు పోలీసులకు హెచ్చరిక చేస్తున్నాము.

ఇంతవరకు కమ్యూనిస్టులవైపువుంటూ, ఇప్పుడిప్పుడు క్షమాపణ చెప్పుకొనో లేక వారిని పర్తిపూర్తిగా వదలిరో తైటికివస్తున్న వారినుండి ప్రత్యేకముగ తగిన సెక్యూరిటీ అవసరమైనకేసుల ప్రభుత్వము కొనవలెను. అట్టివారు నమ్మకమైన మనః ప్రవృత్తి కలవారని గ్రామ కాంగ్రెస్, గ్రామ రక్షణ దళము, తాలూకా కాంగ్రెస్‌వారు ఒప్పుకొంటేనే గాని వారిని రక్షణదళములందు చేరనివ్వగూడదు.

కమ్యూనిస్టులను పట్టుటకై జరుగుచుండే పోలీసు దాడులలో, ఎవ్వరెవ్వరిని పట్టుకొనవలెనో, ఎవ్వరియిండ్లను సోదా చేయవలెనో, నిర్ణయించుకొనుటకుముందు, గ్రామకాంగ్రెస్ పంచాయతీ, రక్షణదళమువారితో పోలీసులు సంప్రదించవలెనేగాని, విచక్షణలేకుండా గ్రామములోని వారందరిని యిబ్బందిపరచరాదని పోలీసువారికి హెచ్చరికచేస్తున్నాము.

స్థానిక కక్షలు, వ్యక్తిగత విరోధాల పరిస్థితుల గురించి, తగినంతవ్యవధిలో పూర్తి విచారణ స్థానిక తాలూకా అధికారులు, కాంగ్రెసువారు, ప్రజా రక్షణ దళాలద్వారాచేయించి, ధర్మమైన, సుని శ్చితమైన ఆలోచనలకువచ్చి, ఆవిమ్మటనే ఎవ్వరి నెటులచూడవలెనో, ఎవ్వరినుండి ఎట్టిహామీలు పుచ్చుకొనవలెనో నిర్ణయించుకొను చుండవలెను. ఇట్టి రిపోర్టులు, నిర్ణయాలు పరిస్థితులననుసరించి సవరించుకొనుచుండవలెను.

తీవ్రవంతకేశ్వరగా ప్రతి గ్రామమునకు యిట్టి విచారణలుచేయించి, రిపోర్టులు తయారుచేసుకోవ డమేగాక, ప్రతి కుటుంబమునకుగూడ "ఐడెంటిఫికేషన్" పత్రాలనిస్తూ, తద్వారా ఎవ్వరెవ్వరు ఎక్కెట్లు ఏయేహోటుల సంచారం, వ్యవహారం చేస్తూ, వున్నారో లెక్కచేస్తూ "కమ్యూనిస్టు హంతకుల" విరోధకార్యల నరికట్టవలెను.

ఏపరిస్థితులలోగూడ స్త్రీలు యొట్టి మర్యాదలకుగాని, అవమానములకుగాని గురికాకుండా చూచుట ప్రజారక్షణ దళాలయొక్కయు, పోలీసులయొక్కయు ధర్మమైయున్నది. భాగ్యవంతులు గౌరవస్థానాలల్లో వున్న వారుగూడ ప్రత్యేక హోదాలతో గ్రామరక్షణదళాల్లో చేరి, పనిచేసి, మిగతా వారందరికి ప్రోత్సాహం కల్గించుచుండ వలెను. పేదలైన కార్మికులు. రైతులు పగలంతా పనిచేస్తూ. తిరిగి రాత్రులంతా కాపలా కాయుటలో, ఆ మరునాడు బాగా పనిచేయలేకుండుట, తద్వారా బాలాబాధలు పడవలసివస్తుంది గనుక, మూడురోజుల కొకసారి డ్యూటీ యేర్పరచుట, వారానికొకరోజు కూలి యిప్పించుట, ఆస్తి, భూమిగలవారినుండి గ్రామనిధి ననుసరించో మరోరీతిగానో కొంతడబ్బు వసూలుపరచవలెను. అట్టిడబ్బుగాని, ప్యూనిటివ్‌టాక్సు వేసినచోటగాని, స్థానిక గ్రామరక్షణదళాలు అవసరార్థమై గ్రామస్థులవద్దకొనబడే వస్తువులు, అవసరముల కగు ఖర్చులకుగాని ఎప్పటికప్పుడు తగిన రశీదులు వ్యక్తులకు, లేక ప్రజారక్షణసంఘాలకు ఇప్పించుచుండవలెను.

ఈ గ్రామరక్షణ దళాలు, పోలీసు దళాలు తాము ప్రజారక్షకులము, సేవకులము, ప్రజాసేవ చేసి ప్రస్తుత ప్రజాప్రభుత్వమును బలపరచు ప్రచారకులని విశ్వసించి, అందుకు తగినట్లుగా వ్యవహరించ గోరుచున్నాము.

కాంగ్రెసువారు, తదితర కమ్యూనిస్టు వ్యతిరేక ప్రజాసేవకులైనవారంతా, తమలోతమకు ఏర్పడి యున్న వ్యక్తిగత, గ్రూపు, పార్టీభేదాలమరచి కమ్యూనిస్టుల నణచుటలో ఐక్యతతో పనిచేయవలెను. కమ్యూనిస్టులకొందరు తమకు వ్యతిరేకులైనవారిని అన్యాయంగా గురిచేయుటగాని, తమకు బంధువులనో, కావలసినవారినో గ్రూపులవారనో కారణంచేత నిజమైన కమ్యూనిస్టులకు యెట్టిసహాయం రక్షణ, పోలీసులనుండి విడిపించుట, హామీయిచ్చుట మొదలయిన తోడ్పాటు జరిగించరాదు.

ప్రజలందరు సాధారణమైన, కనీసమగు మానవ జీవితావసరమగు పౌరస్వత్వపు స్వాతంత్ర్యము, నిర్భయత, ప్రాణరక్షణ, గృహ, గ్రామ, ఆస్తి, వ్యక్తిస్వాతంత్ర్యము, హక్కు, ధర్మిక అనుభవించుచూ, యిప్పటి ప్రజారాజ్యమును సుస్థిరపరచుకొని, ఈనాటికి పొందుచున్న హక్కులు, అవకాశాలు యింకను విస్తరించపలేకుంగాని, పీడితవాన్ని పోగొట్టుకొని, వర్గవిచక్షణలేని, అందరు సమాన, అభివృద్ధి కారకమగు సహకార సాంఘిక స్వాతంత్ర్య జీవితాన్ని అనుభవించాలంటే, ప్రజారక్షణ దళాలలో చేరాలి. పోలీసులను బలపరచాలి. పోలీసుల స్వధర్మముల కక్రమంగా, న్యాయంగా జరపాలి. ప్రభుత్వం ప్రజాశపరాలను, ఆశయాలను తీర్చ వ్యాదరాపూర్వకంగా కృషి చేయాలి.

ప్రజారక్షణదళాలు విస్తరించాలంటే, బాగా పనిచేయాలంటే ముమ్మొందుగా యువకజనులైన వారంతా కాంగ్రెసు సేవాదళములందు చేరి, తగిన రాజకీయ, పౌరసత్వపు, ఆయుధశిక్షణ పొందాలి.

—కోరక 9 చేతలో

నావూరు దౌర్జన్యం

చెన్న కృష్ణయ్యను కొట్టి డబ్బు అపహరించుటకు ప్రయత్నం— కోడూరు పాపిరెడ్డి యింటిపైదాడి

నావూరులో గత వారంలో జరిగిన సంఘటనల వివరం.

25.5.60 తేది అర్ధరాత్రి నుండి తప్పించుకొని పోయిన తలపాలేని బక్కయ్య కుమారుడు, పెంచలయ్య, మరి 50, 60 మందితో రాత్రి 8 గంటల ప్పుడువచ్చి, యింటివద్దవున్న చింతలపల్లి చెన్నకృష్ణయ్యను చుట్టుముట్టి, నానా దుర్భాషలాడుతూ, తమపై పగతీస్తే యింక మర్యాదతో మననివ్వమని బెదరించిపోయినాడు. బక్కయ్య పెద్దపెంచలయ్యలు తిట్టుండగా, మిగతావారు నైకుకి కొట్టుటకు ప్రయత్నించారు. కాని ఏ కారణంచేతనో, దైవకృప ఏమోగాని, చెన్నకృష్ణయ్యపై దౌర్జన్యం జరుగుటకు వారిలోని నాగయ్య ఆనే అతను అభ్యంతరం చెప్పినందున అతోజు చెన్న కృష్ణయ్యకు ప్రాణందక్కింది.


28.5.60 తేది మధ్యాహ్నం 2 గంటలప్పుడు, తనయింట్లో జరుగగల వుపనయన సామానుకు గాను డబ్బు తీసుకొని చెన్న కృష్ణయ్య, రెండింగి పెంచలయ్యతోకలిసి నెల్లూరుకు పోవుచుండగా దారిలో తలపాలేని పెంచలయ్య, మరి 20 మంది తరిమారు. ఒంటరిగా పోతున్న వారిని కొట్టివేయుటయేగాక, చెన్న కృష్ణయ్యవద్ద వున్న 600 రూ. అపహరించుటకుగూడా ప్రయత్నించారట. ఈవిషయం గ్రామస్థులకు తెలిసి కోడూరు పుల్లయ్య, అట్లూరు మాలకొండయ్య గారలు వారివద్దకొచ్చారు. దీనితో అప్పుడు వారికి గండం తప్పిందట.

28 తేది వుదయం సేవ తాలా సాహెబు వర్గరాలు 120 మంది కోడూరు పాపిరెడ్డి యింటి మీదకు దండెత్తగా పాపిరెడ్డి భయపడి యింటిలో చేరి తలుపు వేసుకున్నారు. ఈ 120 మంది పాపిరెడ్డి యింటి ఆవరణంలో ప్రవేశించి దౌర్జన్యం సాగించబోయేలోగా, గ్రామస్తులు 40 మంది అచ్చటచేరగా, వారిలోని బక్కయ్య, తాలా సాహెబు అనువారలు నాగయ్యను కొట్టి వెళ్లిపోయ్యారు,

నవులూరు వరకయ్య, కామిరెడ్డి చినవేమయ్యగార్ల కొన్ని కుప్పలు మహాసలాలు చేసుకో నివ్వకుండా భోగసముద్రం కమ్యూనిస్టులు అడ్డగిస్తున్నారు. పీరు, నావూరుకమ్యూనిస్టులు తమపై దౌర్జన్యం జరుప తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని, తగిన రక్షణ కల్గజేయ వలసిందిగా చింతలపల్లి చెన్నకృష్ణయ్య పోలీసుకు, కలెక్టరుకు ఒకవిజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

సువాసనకు! రుచికి!! గుణమునకు!!!

ఎల్లప్పుడు



★ జయా కాఫీ

వాడుడు

వెలస్వల్పము! ఫలమధికము!!



శాస్త్రీయమైన

భృంగా

మలక తైలం

*

కల్యాణశ్రమము

నెల్లూరు

కేంద్ర సెన్సార్ బోర్డులో మద్రాసుకు ముగ్గురు సభ్యులు చాలరు

నాలుగు భాషలకు నలుగురు సభ్యులు వుండడం అవసరం

★

పాట్నా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయాధిపతి శ్రీ మన్మోహన్ ఆర్కాట్ అగ్రివాలాగారిని కేంద్రీ ఫిలిం సెన్సారు బోర్డు ఛైర్మనుగా నియమించారనీ, వీరు ఆబోర్డు నిర్మాణానికి సంబంధించిన నియమావళిని తయారు చేయుటలో నిమగ్నులై వున్నారని బొంబాయి సినిమా పత్రిక 'మూవీ టైమ్సు' ప్రత్యేక ప్రతినిధి తెల్పుతున్నారు. కేంద్రీ ఫిలిం సెన్సారుబోర్డు జూన్ నెలాఖరు నుంచి ఏమైనా అమలులోకి వస్తుంది. దీనికిలోబడి రెండు సర్టిఫికెట్ ఆఫీసులు, ఒకటి కలకత్తాలోను, ఒకటి మద్రాసులోను వుంటాయి. కేంద్రబోర్డు సభ్యుల సంఖ్యపది. వారిలో బొంబాయిలో నలుగురు, కలకత్తాలో ముగ్గురు, మద్రాసులో ముగ్గురు మెంబర్లూ వుంటేట్లు నిర్ణయించు కొన్నారట. కేంద్రబోర్డు ఆచరణలోకి రావడం తోటే ప్రస్తుతం వుంటున్న రాష్ట్ర సెన్సారు బోర్డులు అదృశ్యమై పోతాయి. కేంద్రీ బోర్డు నియామమై ఇన్ఫర్మేషన్ శాఖమంత్రి శ్రీ దివాకర్‌గారు స్వయంగా శ్రద్ధ తీసుకొని పనిచేస్తున్నారట.

ఎప్పుడో, జనవరిలోనే కేంద్రఫిలిం సెన్సారు బోర్డును స్థాపించవలసినట్లు బిల్లు ప్యాసయింది. ఇన్నాళ్ళకుగా బోర్డు ఏర్పడుతున్నదన్న మాట.

ఈ వార్త ఫిలిం వర్గాల వారికి సంతోషదాయకమనే చెప్పవచ్చు. అన్నిటికంటె ముఖ్యంగా బోర్డు ఛైర్మనుగా ఒక చీఫ్ జస్టిస్ అంతటివాడిని నియమించడం ఎక్కువ శుభదాయకం. ప్రజా శ్రేయస్సును మనస్సు నందుంచుకొని బాధ్యతను సక్రమంగా నిర్వర్తించుటలో న్యాయాధిపతి పదవిని నిర్వహించిన ఘనునికంటె మరెవరు యోగ్యులు? వీరి ఆధిపత్యమున సెన్సారు కేవలమొక 'ఫార్సు'గా పరిణమించిన సెన్సార్ తతంగం — సక్రమమైన మార్గమున ప్రవేశించి నిర్వర్తించబడగలదని ఊహించుకోవచ్చును.

ఒక చిత్రంలో కొన్ని భాగాలను ప్రదర్శనకు యోగ్యములు కావని ఒక రాష్ట్రములోని సెన్సారు బోర్డు కత్తిరించివేయుమని ఉత్తర్వు చేస్తున్నది. ఆ దృశ్యాలనే వేరొక రాష్ట్రంలో ఆమోదించి సర్టిఫికేట్లివ్వడం జరుగుతున్నది. ఒక రాష్ట్రంలో నిషిద్ధమైన చిత్రాన్నే ఇంకో రాష్ట్రంలో ప్రదర్శించుటానికి అనుమతించబడడం కూడా తెలిసిన విషయమే. ఇటువంటి అవకతవకలు ఒక్కొక్క సెన్సారుబోర్డు ఏర్పడి వుండటంవల్ల ఏర్పడుతున్నవి. కేంద్రబోర్డు వచ్చిన తర్వాత ఇలాంటి లోపాలకు అవకాశముండదు.

అయితే ఒక ముఖ్యమైన అంశం మాత్రం ఆలోచించవలసియున్నది. మన రాష్ట్రం విషయమై ఆలోచిస్తాం. ఇక్కడ తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం. ముఖ్యమైన భాషలుకదా! ఈ రాష్ట్రంలో తయారయ్యే చిత్రాలలో ఎక్కువభాగం, అరవంలోను, తెలుగులోను తయారవుతుంటాయి. సెన్సారు సభ్యులలో తెలుగువాడు లేనిచో తెలుగు చిత్రాల విషయంలో జరగవలసిన విధంగా జరగటానికి అవకాశముండదు. అదే విధంగా మిగిలిన భాషల విషయంలోనూ. కనుక ముగ్గురు మెంబర్లు మాత్రమే చాలరు. నాలుగు భాషలకు నలుగురు ప్రతినిధులు వుండక తప్పదు. తమిళుడు తెలుగు చిత్రంలోని సంభాషణలలో అసభ్యమైనవేవో గ్రహించలేడుగదా! అందువలన పరిస్థితి సభ్యులే వుండవలెనని నిర్ణయం చేయక, వివిధ భాషలకు ప్రాతినిధ్య ముండేటట్లు చూడటం అవసరం.

ఇప్పటున్న సెన్సారు విధానం ఎక్కువ అసంతృప్తికరంగా వున్నది. కనుక, కేంద్రీ ఫిలిం సెన్సారుబోర్డు ఆచరణకు రావడం అందరికీ ఆనందదాయకమే. దానివలన కొంత క్రియాత్మకమైన మార్పులు జరగగలవనే ఆశిస్తాం.

'ఆమంచర్ల'

రావులు కలిసి ఏర్పాటైన అశ్వని పిక్చర్సు ఆధిపత్యంక్రింద తయారవుతున్న 'మాతల మాట' చిత్రానికి దర్శకత్వం చేతులుమారింది. టి. ఏ. సుబ్బారావుగారు మారిపోయి కేమెరామాన్ శ్రీధర్ యిప్పుడు దర్శకుడైనట్లు తెలుస్తున్నది. ప్రసిద్ధమంగా ఫోటోగ్రాఫర్ శ్రీధర్, డైరక్టర్ శ్రీధర్ అవుతున్నాడన్నమాట. వీరి దర్శకత్వంలో రంగా ఫోటోగ్రఫీ నిర్వహిస్తారు.

వరలక్ష్మి-మహాలింగం

గాయనీమణిగా పేరుపొందిన అభినేత్రి శ్రీమతి యస్. వరలక్ష్మి యిప్పుడు పెండ్లి చేసుకోబోతున్నదనీ, శ్రీ టి. ఆర్. మహాలింగం (తమిళ నటుడు, గాయకుడు) గారి ద్వితీయభార్య (అంటే 'సాతికాంత') కాబోతున్నదని "మురళి" పత్రిక తెలుపుతున్నది.

సంసారం తయారవుతూంది

నిలిచిపోయిన 'సాధనా' వారి "సంసారం" మరలా ప్రారంభించి పూర్తిచేసేయేర్పాట్లు జరిగాయని, షూటింగ్ కూడా జరుగుతున్నదని వార్తలు వస్తున్నాయి. 'ప్రసాద్' స్టుడియోనుంచి 'శోభనాచల' స్టుడియోనుకు వచ్చింది. సాధనా వారి "సంసారం". సాధించి తెగ్గించండిరా నాయనా 'సంసారాన్ని'. ఎన్ని విఘ్నాలు వచ్చినా ప్రారంభించినపనిని పూర్తిచేయడం బుద్ధిమంతుల లక్షణంకదా!

'సువర్ణమాల'కు మెరుగు పెట్టున్నారా ?

'సువర్ణలతా' వారి "సువర్ణమాల" ను కొత్త మెరుగుపెట్టి అమ్మదాముని ఏర్పాట్లు జరుగుతున్నాయట. నిర్వాహణసమర్థుడైన శ్రీ డి. యల్. గారే పూనుకుంటే నెరవేరకుండా వుంటుందేం! ఏమైనా మన పెల్లూరి "సువర్ణమాల" తొందరగా కంటబడితే సంతోషం.



ఫిలిం వార్తలు

☘

మాయలమారి

అంజలి, నాగేశ్వరరావు, 'మేకప్' గోపాల

అభిప్రాయం

ప్రబోధచిత్రం 'పల్లెటూరిపిల్ల' పదర్శనంపై వినోదపు పన్ను తొలగించాలా?

ఉత్తమచిత్రానికి మదరాసుప్రభుత్వం బహుమతి యిస్తామని నిర్ణయించింది. అప్పుడే "వనజీవనం" తమిళచిత్రాన్ని ఉత్తమచిత్రంగా ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. ఉత్తమచిత్రాన్ని నిర్ణయించడం ప్రభుత్వమా? ప్రజలా? ప్రజలని నిర్ణయించమంటే "గుణసుందరికథ"నీ, "లైలామజ్ను"నూ నిర్ణయిస్తారు. అందుకని కొందరి సభ్యులతో ఒక అవధికారసంఘాన్ని ప్రభుత్వం నియమించాలి. ఆసంఘం ఉత్తమచిత్రమేదో నిర్ణయించ గలిగినంత విజ్ఞతగలిగిన సభ్యులతో వ్యవస్థాపించబడాలి.

బాపూజీ తియ్యనిపలుకులు:

"పట్టణాలువీడి పల్లెలకు మరలండి
పల్లెజీవనమే హాయి
ఒకరు మనపైదాడిచేస్తే సహించం
మేం మరొకరిపై దాడిచేయం"

నీటిపై ఆశయంగా పెట్టుకొని తీయబడ్డ వుత్తమచిత్రం "పల్లెటూరిపిల్ల". 'తొలిప్రయత్నం'లోనే యింతటి మహోన్నతచిత్రాన్ని ప్రేక్షకులకందించిన బి. ఏ. సుబ్బారావు. డిస్ట్రిబ్యూటర్సు పూర్ణాపిక్చర్సువారు ప్రశంసనీయులు. పంజాబులో 'పడోసి' 'బొంబయిలో 'ఫోటాభాయి' లపై వినోదపుపన్ను తొలగించి మంచి ప్రోత్సాహమిచ్చాయి ఆయా రాష్ట్రప్రభుత్వాలు. పల్లెటూరిపిల్ల చిత్రంలో ప్రస్తుత మదరాజకీయాలు చక్కగా వచ్చాయి. కంపనదొరల గుండాగా కమ్యూనిస్టులు, పల్లెప్రజలుగా మన ప్రజానీకం కంపనదొరల కమ్యూనిస్టులుగానే ఆ కృ మా ల ని చిత్రంలో పల్లెప్రజలుగా మిగిలినప్రజ గ్రామాన్ని కట్టుదిట్టంచేసుకోవచ్చు. ఏనాయకుడు చేయలేని ప్రచారాన్ని చేస్తోంది పల్లెటూరిపిల్ల. చిత్రంలో దర్శకత్వపు లోపాలు కొద్దిగావున్నా చిత్రప్రయితృత్తిమాత్రం నేటి ఆంధ్రదేశానికి మహోపకారం చేయగలదు. ప్రేక్షకుడికి ఆత్మసంరక్షణ ఎట్లా కలిగించుకోవాలో బోధపరుస్తుంది చిత్రం. యీచిత్రంపై వినోదపుపన్ను తొలగించి యిట్టి ఉత్తమచిత్రాలకు ప్రభుత్వం ప్రోత్సాహమివ్వ ప్రయత్నం చేస్తుందా? అట్లుచేయడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం.

—హోత్రా

★ ★ ★

చిత్రనిర్మాతలు, ప్రదర్శకులు అధిక లాభాలను ప్రజాక్షేమానికి వినియోగిస్తారా?

ప్రభుత్వం వినోదపు పన్ను తొలగించితే, నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ప్రదర్శకులు తమకు వచ్చే అధికలాభాన్నంతటిని ప్రజా క్షేమానికి వినియోగిస్తామని హామీ ఇస్తారా? అది జరగదు గనుక ప్రభుత్వంనుండి తమకు వచ్చే ఆదాయాన్ని ఎందుకు వదలిపెట్టుకోవాలి? ప్రజాదరణ వున్నప్పుడు నిర్మాతలకు కార్యసిద్ధి అయినట్లే. కాబట్టి వినోదపుపన్ను తొలగించడం అనవసరం.

—'ఫిలిం ఎడిటర్' జ॥రై॥

కామినియానూనె [రిజిస్టర్డు]

శిరోజములకు - మెదడుకు - అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.



❋

వెంట్రుకలు రాలిపోవుటను నివారించును - తలను - మెదడును చల్లపరచి - వెంట్రుకల కుదుళ్ళను గట్టిపరచును. శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనముకు సౌఖ్యమొసంగి తృప్తి పరచును—

ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరు మీ సహవాసును ఆనందము నొందుడు.

సువాసన సొబగులయందు అసమానఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీ వాసనద్రవ్యమును కొన్ని బొట్లు మీ చేరుమాలుపై చల్లుకొనినచో చుట్టు ప్రక్కలనెల్ల ఘుమఘుమ మనిపోవునా

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.

AGENTS:-Anglo-Indian Drug & Chemical Co., BOMBAY, 2

పెళ్లికట్నము రు 20 లు

కిరబల్లవోలు 19 ఎల్ల వెంకటసుబ్బారెడ్డిగారి కుమార్తె ప్రసన్నవేణమ్మను అల్లంపాటి కోదండరామిరెడ్డిగారికిచ్చి కిరబల్లవోలులో 3-6-50 తేదిని జరిగిన వివాహసందర్భమున జమీన్ రైతుకు చందా క్రింద పక్షమున రెండు పరిగాపాదాలు కట్నమిచ్చి పంపినారు.

వధూవరులకు మంగళాశీర్వాదములు.

— నెల్లూరు వెంకట్రామానాయుడు,
పత్రికాధిపతి.

జమీన్ రైతు

విక్రుతి జ్యేష్ఠ బహుళ నవమి
9—6—1950 శుక్రవారము

హైదరాబాద్ మంత్రివర్గం

హైదరాబాద్ ప్రభుత్వంలోని ఎనిమిది మంత్రిత్వ స్థానాలలో, నాలుగు సంస్థాన కాంగ్రెస్ ప్రతినిధులకివ్వబడినవి.

ప్రజాప్రతినిధులు అధికారానికిరావడం సంతోషించ తగినదేఅయినా, యీ అర్ధ ప్రాతినిధ్య ఏర్పాటుమాత్రం మాకు బొత్తిగా నచ్చడం లేదు.

హైదరాబాద్ స్థితి చప్పి ఇరికినట్లయింది. రజాకార్ పరిపాలనలో నానా హింసలపాలైన హైదరాబాద్ సంస్థానానికి దిమ్మతిరిగిన తర్వాతకూడా శాంతి ఏర్పడలేదు. కమ్యూనిస్టు అరాచకంతో సంస్థానం నేటికీ సతమతమవుతున్నది.

ఈ కమ్యూనిస్టు ప్రమాద నివారణకు సంస్థాన ప్రభుత్వం యింతకాలంనుండి ఎడతెగకుండా కృషిచేస్తున్నా, వ్యయప్రయాసంకుండలంటూ ప్రతిఘటిస్తున్నా, వారి ప్రాబల్యం దినదినానికి హెచ్చుతున్నదేగాని, యేమాత్రం అదుపులోనికి వచ్చినట్లు కనుపించదు. దీనికి ఒకకారణం ప్రభుత్వం యున్నాతో ప్రజాసంస్థయైన సంస్థానకాంగ్రెస్ సహకరించడంలేదనే సాకు చెప్పవచ్చునుండిక. సంస్థానకాంగ్రెస్ ప్రభుత్వంతో సహకరించదలచినంచే, వారికి ప్రభుత్వంలో భాగం దక్కేవరకు సాధ్యపడదనే వాదము కూడా వుండేది.

మొదట ఆలోచన ప్రకారం యీ వేల్లోల్ లోనే సంస్థాన రాజ్యాంగపరిషత్తుకు ఎన్నికలు జరిపి, తద్వారా సంస్థానంలో పూర్తిగా ప్రజాప్రభుత్వం నెలకొల్పవలెనని భారత సంస్థాన శాఖ ప్రయత్నించియుండెను. కాని ఎందువల్లనో ఆ ప్రయత్నం పూర్తిగా విరమింపబడి, యింతకాలం మునుగులో గ్రుడ్డులాటలయిన తర్వాత సంస్థాన ప్రభుత్వంలో వారికి సగభాగం యివ్వడం జరిగింది.

నలుగురు మంత్రుల ప్రజలకు ప్రాతినిధ్యమైనిస్తూ, నలుగురు అధికార పక్షుల సంస్థాన శాఖకు జవాబుదారులైనస్తూ పరిపాలన సాగించడం ఎంతవరకు సాధ్యపడగలదో మాకర్థం గాకుండావున్నది. దీనిమూలంగా ప్రభుత్వం ఆశించిన సహకారం లభులు, సంఘర్షణలకు దారితీసి, ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభించి, ప్రతిష్టంభన ఏర్పడగలదేమోనని అనుమానం, భయం ప్రజలకుప్రబలంగానున్నది. అన్ని సంస్థానములవలెనే హైదరాబాదు సంస్థాన ప్రభుత్వాన్నికూడా పూర్తిగా సంస్థానకాంగ్రెస్ సంపూర్ణ బాధ్యతక్రింద ఎం దుకు వుంచకూడదో కారణం గోచరించడంలేదు.

ఈ తాత్కాలిక ఏర్పాట్లకంటే, సాధ్యమైనంత

విమర్శలు - విశేషాలు

డిక్సన్ దౌత్యం

కాశ్మీర్ మధ్యవర్తి డిక్సన్ యిండియాకేగి, భారత ప్రభుత్వంతో సంప్రదింపులుజరిపి, తిరా చీతో కూడా సమాలోచనలు పూర్తిచేశాడు.

ఫలితమేమవుతుందో యిప్పుడేమీ తెలియదు. డిక్సన్ వచ్చు సమయానికి పాకిస్థాన్ ప్రధాని కరాంచీ రం పొయ్యాడు. పాకిస్థాన్ ప్రధాని తిరిగివచ్చురనుండగా భారత ప్రధాని పండిట్ నెహ్రూ యిండోనేషియా పర్యటనకై బయలుదేరాడు. దీనిమూలంగా, డిక్సన్ యిరుదేశ ప్రధానులతో సంప్రదింపులు జరిపి, త్వరలో తానుతల్చినపని పూర్తిచేయుటకు వీలులేకుండా పోయింది.

మాసంపాదకీయంలో యిదివరలో సూచించినట్లు ఈ కాశ్మీర్ సమస్య, భారత, పాకిస్థాన్ల మధ్య మరింత దుష్పరిణామ వాతావరణం కల్పించబడుటకు ప్రబల ఆటంకంగా వుంటున్నది. ఇటీవల తన అమెరికా పర్యటనలో పాకిస్థాన్ ప్రధాని యిదే అభిప్రాయాన్ని వెలిబుచ్చినాడు.

ఇదివరలో తాత్కాలికంగా కాశ్మీర్ సమస్య పరిష్కరింపబడుటకు రెండు అభిప్రాయాలున్నవనివినిపిస్తుండేవి. ఒకటి: కాశ్మీరును రెండుగావిభజించి, హిందువులధికంగా వున్న జమ్మూ ప్రాంతమును యిండియాలో చేర్చి, తక్కిన ప్రాంతాన్ని పాకిస్థాన్లో కలుపవలెను. రెండు: కాశ్మీరు సర్వ స్వతంత్రంగా వుంచి వాటిపరిరక్షణకు యిండియా, పాకిస్థాను పూచీపడవలెననే అభిప్రాయము.

ఇవిరెండూగాక డిక్సన్ రిగినతర్వాత మాడవ సూచన ఒకటి వ్యాపిస్తున్నది. సంస్థానం యిండియా, పాకిస్థాన్ సమష్టి సైనిక పెత్తనం క్రింద వుంచాలనేది కొత్తసూచన. దీనికి కారణం కాశ్మీర్ ఎలక్షనైనా, రష్యాలకు అనుకూలమైన్నదని, అదివారిరా అవకాశాల ప్రభావానికిలోనుగా వచ్చుని, దానిని నిరోధించుటకు యీ క్రొత్తసూచన అంటున్నారు.

ఈసూచన ఎవరికి ఎంతవరకు సమ్మతికరమైందీ మనకిప్పుడేతెలీదు. కాని యిచ్చట డిక్సన్ నిర్వేర్పవలసిన కార్యం కెల్లిసైట్ జరుపుటకు అనుకూలమైన, ప్రశాంత వాతావరణాన్ని కల్పించుటకు అవసరమైన చర్యలు తీసుకోడం. ఈపని ఎంతత్వరగా జరిగి, కాశ్మీర్ ప్రజాభిప్రాయాన్ని అంత త్వరగా తీసుకొంటే, యిండియా, పాకిస్థానుకు, తద్వారా కల్లోలప్రపంచానికి అంతమేలు. నెహ్రూ లియాఖత్ ఆలీ ఒడంబడిక మూలంగా యీయిరుదేశాలమధ్య ఎంతో సుహృద్భావం ప్రబలింది. కాశ్మీర్ సమస్య శాంతంగా పరిష్కరించుటకు యింతకంటే అనుకూలమైన, తగిన సమయం లభ్య

పడదని మా అభిప్రాయం.

ఐక్యరాజ్యసమితి, అగ్ర రాజ్యాలుకూడా యీవిషయంలో స్వలాభంతో ఎలాటి మారాముల్లు పెట్టకుండా, యీ సమస్యను వెంటనే పరిష్కరింపబూనుకోడం అవసరమని, లేనిఎడల యిప్పుడుసంస్థానంలో, సంస్థానవాతావరణంలో వుండే విరోధ వాతావరణంలో భారత, పాకిస్థానులకంటకి భంగం కలుగడమేగాక, యావత్ప్రపంచానికి అపకారం జరగవచ్చుని మా భయం.

★ ★ ★

ఆజాద్ పర్యటన

మధ్య ప్రాచ్యంలో ఆజాద్ పర్యటన ముఖ్యమైనదేగాక చాలా అవసరమైనదికూడా. నెహ్రూ లియాఖత్ ఒడంబడికకు ముందు ఆ ముస్లిం రాజ్యాలలో, పాకిస్థాన్, కాశ్మీర్ మొదలగు అనేక సమస్యలలో యిండియాపై దుష్ప్రచారంచేసి, మతం పేరుతో తాను ఆ దేశాలలో పలుకుబడి సంపాదించ ప్రయత్నించింది. కాని దాని ఆటలు, ఆలోచనలు సాగక పోయినా, భారతదేశమంటే కొంత దురభిప్రాయం వారిలో ఏర్పడివుంటుంది. ఈ దురభిప్రాయాన్ని చూపి, దుర్మార్గ పద్ధతులను, పాకిస్థాన్ పట్ల, యితర దేశాలపట్ల భారతదేశ వైఖరిని స్పష్టపరచవలసిన అవసరం ఎప్పటికన్నా వుండేను. ఈసుహృద్భావ రాయబార పర్యటనకు ఆజాద్ కంటే వుపకరించు గౌరవనీయవ్యక్తి మరొకరు లేరు. ఈ శాఖకొరకై వారిని పంపుట జరగడం చాలా హర్షించదగిన విషయం. ఆజాద్, శ్రేష్ఠ యీ పర్యటన మధ్యప్రాచ్యంలో భారత దేశానికి ఎనలేని కీర్తి ప్రతిష్టలను సముపార్జించగలదని మనమాశించవలసివుంది.

★ ★ ★

నాయకులు: భాషారాష్ట్రాలు

భాషాప్రయుక్త రాష్ట్ర విభజనను గూర్చి నాయకులు క్రొత్తసంధానం క్రొమ్ము కుతున్నారు.

ఇటీవల సర్దార్ పటేల్ తిరువాన్కూర్, కొచ్చిన్ యూనియన్లకు వచ్చినప్పుడు దక్షిణదేశంలో రాష్ట్రాలను భాషాప్రయుక్తంగా విభజిస్తే, ప్రత్యేదేశానికి ప్రమాదమని, కావున యిప్పట్లో ఆలోచన పెట్టుకోవద్దన్నారు.

ప్రధాని పండిట్ నెహ్రూ మొన్న ఆ యూనియన్ పర్యటనలోనే భాషారాష్ట్రాలను గూర్చి తన మునుపటి అభిప్రాయం మారిపోయిందని, రాష్ట్రాలను భాషాప్రయుక్తంగా విభజించడం జరిగితే వారిలో ప్రత్యేక దురభిమానాలు ఏర్పడి దేశానికి తీరనిచ్చం కలుగగలదని హెచ్చరించారు. కాని దేశం భాషాప్రయుక్తంగా విభజింపబడునప్పుడు తాను వ్యతిరేకం కాదని కూడా చెప్పారు.

ఇంతకాలంగా కాంగ్రెసు ద్వారా భాషా ప్రయుక్త రాష్ట్ర విభజనకు వాదించిన నాయకుల అభిప్రాయంలో యింత పెద్దమార్పురావలసిన క్రొత్త కారణమేదో మాకర్థంగావడంలేదు.

దక్షిణ ప్రాంతంలో భాషాప్రయుక్తంగా విభజిస్తే, ఉత్తర ప్రాంతానికి ప్రమాదమన్న పటేల్ దృష్టిలో ప్రత్యేక రాష్ట్రానికై కొన్ని ఆందోళనవుండేవన్నా. అది ఆలోచింపదగిందే. కాని, యీ కారణంతో అసలు సిద్ధాంతాన్నే వ్యతిరేకిస్తే ఏమి సంబంధం వుంటుందో? దక్షిణ దేశానికి సంబంధించినంతవరకు, మద్రాసు రాష్ట్రాన్ని భాషానుగుణంగా విభజించవచ్చని

పంత త్వరలో ఎన్నికలు జరిపి, సంస్థానాన్ని ప్రజా ప్రతినిధులకొప్పచెప్పడం ప్రశస్తమంగా వుంటుంది. నేటి కల్లోలస్థితి పోయి ప్రశాంత వాతావరణం స్పష్టింపబడుటకు యింతకంటే మంచి మార్గాంతరమని ప్రజల అభిప్రాయం.

ఇప్పుడు మంత్రివర్గంలో చేరిన కాంగ్రెస్ పక్షులు, సంస్థానంలో శాంతి నెలకొల్పే కృషితోపాటు, త్వరలో ఎన్నికలు జరిపి, సంస్థానంలో సంపూర్ణ ప్రజా ప్రాతినిధ్య ప్రభుత్వ మేర్పడి, తద్వారా ప్రజాభిప్రాయ ప్రకారం సంస్థానాన్ని భాషానుగుణంగా చీల్చి, ఆయా భాషా రాష్ట్రాలలో చేర్చి ప్రజాభిప్రాయం పాటింపబడుటకు కోరాడ కృషి చేయవలెనని మాకోరిక.

శ్రీ కస్తూరిదేవి విద్యాలయ హాస్టలు

నెల్లూరు

హైస్కూలుతోపాటు హాస్టలుకూడ యీ నెల 19 నేది తెరువబడును.

ఆహార పదార్థాల ధరలు విపరీతంగా పెరిగినందున హాస్టలు రేట్లు యీ క్రింది విధంగా మార్పు చేయవలసివచ్చినది.

రేట్లు

12 సం॥ లోపు బాలికలకు భోజనం 25-0-0 కరెంటు ఎలక్ట్రిక్ లైటింగుతో కలిసి 7-0-0 — మొత్తం 32-0-0

12 సం॥ మించిన బాలికలకు భోజనం 28-0-0 రూమ్ లైటింగు 7-0-0 — మొత్తం 35-0-0

కాలేజి మున్నగు చదువు విద్యార్థినులకు భోజనం 32-0-0 రూము లైటింగు 8-0-0 — మొత్తం 40-0-0

రాష్ట్రంలో అన్నిహాస్టలు హాస్టళ్లలో నెలకు 60, 70 రూపాయలకంటే తక్కువ లేదు. ఈ హాస్టలు నాణ్యతయే యింత తక్కువ రేటులకు వసతి కల్పించినందుకు గమనించి తోడ్పడుదురుగాక.

చేరగోరు విద్యార్థినులు ముందుగా దరఖాస్తు పంపుకోవలెను. ఇతర వివరములకు క్రింది చిరునామాకు వ్రాయవలెను.

— పొణకా కనకమ్మ,
హాస్టలు వ్యవహర్త

పరిపాలనాసౌలభ్యం కొరకే. నిత్యమూ పరిపాలనలో వస్తున్న అభిప్రాయభేదాలు, తగాదాలు, ఒకరిపైఒకరికి దురభిప్రాయాలు అంతరించి, పరిపాలన పటుత్వంగా, సరళంగా, సుస్థిరాభ్యుదయతో సాగడానికే. నేడు హైదరాబాదులో, ఆంధ్రదేశంలోని తెలంగాణా జిల్లాలలో భయంకరంగా వున్న కమ్యూనిస్టు ప్రమాద నివారణకైనా మద్రాసురాష్ట్రాన్నుండి, ఆంధ్రప్రాంతమును వేరుచేసి, ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటుచేయవలసిన అవసరాన్ని ప్రతికక్షులు గుర్తించవలసివుంది.

కాని శ్రీ వి. పి. రిపోర్టుకు తర్వాతనే, దాని ప్రకారం విభజన కార్యకలాపములంతా పూర్తయి, కొద్దివివాదాంశాలవల్ల రాష్ట్ర విభజన నిలబడి-యింతకాలం జరిగిన తర్వాత, యిప్పుడు భాషారాష్ట్రాల విషయంలో తమ అభిప్రాయాలు మార్చుకొన్నామంటే వింతగా కనుపించడమేగాక, ప్రజలలో అనవసర అలజడికి కారణమౌతుంది. బాధ్యతగల నాయకులు పరిపరి యిలాటి వివాదస్పదమైన విషయాలలో పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలను వెలిబుచ్చకుండడం మేలు.

ఇలాంటి వీరి ప్రకటనలవల్ల ఇంతవరకు వున్న యీ సుస్థిరం తిరిగి ప్రజ్వరిల్లించుటకు దారితీస్తుంది. ఆంధ్రదేశంలోకూడా తిరిగి యీ సందడి ప్రారంభ మయింది. స్వామి సీతారామ శాస్త్రిగారు సత్యాగ్రహానికైనా పూనుకోవాలంటున్నారు. పొందుమూర్తిగారు శాస్త్రిగారి సుందరమును వేయమంటున్నారు.

సొంత - లియాఖత్ ఒడంబడికతో అవాదు దేశంలోవున్న వుద్రిక్త పరిస్థితి తగ్గింది. కేంద్ర ప్రభుత్వానికికూడా యెన్నో అవసరంగా పరిష్కరించవలసిన సమస్యలున్నాయి, వాటిలో యీరాష్ట్రవిభజనను ఒకటిగానెంచుకొని, సరియైన ఆందోళనలు ప్రబలంగాకముందే, పరిష్కరించడం శ్రేయస్కరమని మానిశ్చితి. పటేల్, నెహ్రూలు యిది గమనించగోరడమైనది.

నెల్లూరు జిల్లా వార్తలు

— విమర్శకుడు —

స్కూల్ ఫైనల్ ఫలితాలు.

స్కూలు	పరీక్షకు వెళ్లినవారు	ఉత్తీర్ణులైనవారు	శే॥ నూటికి పాసైనవారు	గత సం॥ నూటికి పాసైనవారు
స్త్రీ సేవా విద్యాలయం	28	19	68	38
గూడూరు హైస్కూలు	124	75	60	43
ఎ. బి. యం. గరల్సు	36	21	58	68
అల్లూరు	47	26	55	
వి. ఏ. యం.	176	95	54	66
ఆత్మకూరు	22	12	54	
కావలి	141	73	52	59
బుచ్చి	62	32	51	
సెంట్ పీటర్సు	100	47	47	56
సెంట్ జోసెఫ్సు గరల్సు	17	7	41	90
వెంకటగిరి	43	17	39	38
కందుకూరు	52	18	34	60
కనిగిరి	60	18	30	62
వి. ఆర్. హైస్కూలు	450	132	29	31
సూళ్లూరుపేట	79	14	18	57
సెంట్ మేరీస్ గరల్సు (గూడూరు)	11	2	18	

గత సంవత్సరం సెంట్ జోసెఫ్సు గరల్సు హైస్కూలు ప్రథమ స్థానము, వి. ఆర్. హైస్కూలు చివరి స్థానము ఆక్రమించినవి.

ఈసంవత్సరం స్త్రీ సేవా విద్యాలయం ప్రథాన స్థానము. సూళ్లూరుపేట హైస్కూలున్నూ, గూడూరు సెంట్ మేరీస్ గరల్సు హైస్కూలున్నూ చివరి స్థానము ఆక్రమించినవి.

వి. ఆర్. హైస్కూలు గత సంవత్సరం 100కి 31 మాత్రమే పరీక్షయందు, యీ సంవత్సరం 100కి 29 మాత్రమే లభించుట శోచనీయము. గత సంవత్సరం 366 మంది పరీక్షకు పోగా, యీ సంవత్సరం 450 మంది పరీక్షకు పోయారు. విద్యార్థులు జాస్తి యెక్కువైతే ఫలితాలు తగ్గిపోవు చున్నవి. కావున విద్యార్థులు ఎక్కువగా వుండరాదు. [illegible] హైస్కూలులో గత సంవత్సరం 105 మంది పోగా 66 మంది ప్యాసైనారు. ఈసంవత్సరం 176 మంది పోగా 54 మంది పరీక్షయందు ఉత్తీర్ణులైనారు. గత సంవత్సరంకంటే విద్యార్థులు [illegible] ఫలితాలు తగ్గినవి.

కాని వి. ఆర్. హైస్కూల్ సంఖ్య [illegible] చెప్పవలసి ఉన్నది.

నెల్లూరు [illegible] విద్యాలయం [illegible] హైస్కూల్సు కంటె [illegible] గత సంవత్సరంకంటె [illegible].

నెల్లూరు జిల్లామీద యీ సంవత్సరం 1965 మంది విద్యార్థులు పరీక్షకు పోగా, 646 మంది ఉత్తీర్ణులైనారు. అంటే 100కి 33 మాత్రమే లభించినట్లు. 1947లో 100కి 52 మంది, 1949లో 100కి 46 మంది పరీక్షలో [illegible] వున్న విద్యావిధానం.

హైస్కూల్సు ఎక్కువ కావడం, [illegible] కూడా యీ [illegible] ఒక కారణంగా వుంటుందేమో?

హైస్కూల్సు జీత

[illegible] విద్యాలయము, వి. ఆర్. హైస్కూలు, బి. ఏ. యం. వి. బి. యం. మునిసిపల్ [illegible] యీ నెల 10 తేది సెంట్ జోసెఫ్సు హైస్కూలు, 14 తేది సెంట్ పీటర్సు, [illegible] 20 తేది [illegible].

మస్తాన్ విచారణ

మైకా యిన్స్పెక్టరు మస్తాన్ సాహెబ లంచం తీసుకొన్నాడు అనే విషయాన్ని గూర్చి ట్రిబ్యునల్ యెదుట విచారణ జరుగుచున్నది. ప్రాసిక్యూషన్ తరఫు విచారణ యిదివరకే అయిపోయినది. డిఫెన్సు తరఫు విచారణ గత 26 తేదీ జరిగినది. వివరాలు తర్వాత.

మస్తాన్ సాహెబుగూర్చి స్ట్రిక్టు ఆఫీసరని మేము వెనక ఒప్పుకున్నమాటవాస్తవమే. కొంతకాలం అప్పుడు స్ట్రిక్టుగావున్న మాటకూడా వాస్తవమే! కాని యిప్పుడొక నిందవచ్చినతర్వాత దాని నిజానిజాలు తెలుసుకోకుండా ఏమిచెప్పినా అది తప్పుగానే వుంటుంది. అదీగాక ట్రిబ్యునల్ యెదుట విచారణలో వుండగా మనం యేమీ విమర్శించడానికి మనకు అధికారంలేదు. ఈ ట్రిబ్యునల్ విచారణానంతరం మాయిష్టవచ్చి అభిప్రాయం ప్రకటిస్తాము.

కలెక్టరు

శ్రీ [illegible] గారు 4 తేది చార్జి తీసుకొన్నారు. పాత కలెక్టరు [illegible] గారు 10 తేది [illegible] వెళ్తున్నారు.

[illegible] గారు [illegible] మండలీయులు. తెలుగు [illegible]. [illegible] మాట. ఆచార వ్యవహారాలు చాలా [illegible]. కాని యితరులు [illegible] కలెక్టరుగా [illegible] కూడా [illegible] కావున [illegible].

మునిసిపాలిటి

[illegible] సలహాసంఘానికి [illegible] శ్రీ వి. వి. సుబ్బారెడ్డిగారిని యెన్నుకొన్నారు.

* * *

గత 30 తేది మునిసిపల్ సమావేశములో [illegible] పరిపాలనపుమీద [illegible] తీర్మానించారు.

* * *

[illegible] నగరంలో [illegible] ఆక్రమణ [illegible] చేయించవలెను.

* * *

మునిసిపల్ కౌన్సిలర్లు [illegible] కాంగ్రెస్ [illegible] ఏకపక్షముగా [illegible] యితర (పలు [illegible]) [illegible].

[illegible]

[illegible] కాంగ్రెస్ [illegible] 7 [illegible] 12 [illegible].

[illegible]

వ్యాకరణ [illegible] కాంగ్రెస్ [illegible] 4 వేల రూపాయలు ఖర్చుపెట్టి [illegible] ప్రభుత్వాన్ని అడిగితే బాగుండును. కాని అది ఖర్చుపెట్టుకొనే 35 వేలు అవుతుందని, దాన్ని యివ్వమని ప్రభుత్వాన్ని అడగడం సబబుగా లేదు. అసలు 35 వేలు ఎందుకవుతుంది? ఏమైనా దీని విషయంలో ఏ. బి. సుబ్బారెడ్డిగారు శ్రద్ధ వహించవలెనని, అపవాదం రాకుండా చూడవలెనని మేము కోరుచున్నాము. కాని దీని పక్ష పాతం చూపడంలేదని ఎటువంటి పక్ష పక్ష్యము విప్పుట్ట [illegible] పెట్టుకొన్నారనేది సాలు గమనించవలెను.

గుఱ్ఱపు పందెములు

[illegible] ఆనందపరవశాన్ని [illegible] పదార్థాల [illegible] సుప్రసిద్ధం [illegible] వెంకటగిరి పురవరంబులో జరిగిన గుఱ్ఱపు పందెములను జనిన సుప్రసిద్ధ [illegible] నిర్మాత [illegible] రెడ్డి యొక్క [illegible] కాలము [illegible] ముఖములు [illegible] అయితే. ఇందులో 10 వేలు [illegible] దానాను [illegible] వారు [illegible].

సోదరులారా! యీనాటికైనా యీగుఱ్ఱపు పందెములు చాలించుకొని నాగరిక [illegible] పడరా? కమ్యూనిజం తొంగిచూస్తున్నది. ఇకమీదట [illegible] ప్రకటించవలసి యుంటుంది.

నెల్లూరు బజారు

వెంటక్లో బియ్యము

[illegible] బియ్యము—పుట్టి	1.8		199.2.3
గత [illegible], [illegible]			184.2.3
రాగులు			210.0.0
జొన్నలు			240.0.0
కందులు	తూము	1.8	21.8.0
పెసర	,,	,,	14.0.0
[illegible]	,,	,,	28.0.0
[illegible]	,,	,,	24.0.0
[illegible]	,,	,,	18.0.0
మినుములు	,,	,,	30.0.0
కందులు	,,	,,	22.0.0
నువ్వులు	,,	,,	40.0.0
చింతపండు	వీశ	1.8	1.8.0
బెల్లం	,,	,,	1.4.0
[illegible]	,,	,,	3.6.0

బియ్యం [illegible] యిస్తున్నారు. ఇది [illegible] ఎవ్వరూ [illegible]. కావున [illegible] సరఫరా చేయడం బాగుంటుంది. [illegible] అధికార్ల వాదం. కాని [illegible]?

ధాన్యం [illegible] తోలినతర్వాత [illegible] దబ్బు యివ్వడంలేదని చాలామంది ఫిర్యాదు. [illegible] 0—6—0 [illegible]. కాని [illegible] అని రైతులు [illegible]. [illegible] గమనించ కోరుచున్నాము.

[illegible] యస్. బి.

[illegible] జమీన్ రైతులో [illegible] జమీన్ రైతుకు [illegible] పత్రికలో [illegible] అవకాశం [illegible] వున్నా [illegible]?

—పేరవ 8 వ పేజీలో

నెల్లూరులో భలేయిల్లు యేలం!

—:0.—

నెల్లూరు అడిషనల్ సబ్‌కోర్టులో

E. P. 261 of 49

Sub court 6 of 1933

Attaching Decree-Holder

ఆత్మపల్లి సుందరరామిరెడ్డి —పిటీషనరు.

(1) చిన్నకోట నాగేశ్వరరావు (2) ఆ సుబ్రహ్మణ్యం (3) ఆ వెంకటశేషమ్మ—రెస్పాండెంట్లు.

యీక్రింద వివరించిన ఆస్తి తే 19-6-50 ది వేలంవాయిదా అయివున్నది. సదరువేలం నెల్లూరు జిల్లాకోర్టువద్ద జరుగును. కొనుగోలు చేయదలచిన వారువచ్చి పాటలు పెట్టుకొనవలయును.

షెడ్యూలు:—నెల్లూరు రి॥ డి॥ [illegible] నెల్లూరు సబ్ డిస్ట్రిక్టులో చేరిన నెల్లూరు టవును మున్సిపల్ వార్డు నెం 1 ది [illegible] తెన్నూరు [illegible] వీధిలో చిన్నకోట నాగేశ్వరరావు వగైరాలకు [illegible] నెం 403 ది [illegible] నెం 313 ది యుండ్లు, [illegible]:— [తూ] నెం 404 ది యింటిగోడ [ద] రాజవీధి [ప] [illegible] [ఉ] [illegible] [illegible] 25 అంకణాలు [illegible], 7 అంకణాలు [illegible], 100 అంకణాలు [illegible]. [illegible] 25-12-42 [illegible] అత్మపల్లి సుందరరామిరెడ్డి [illegible] Sub court నెం 101/49 ది [illegible] 4000/- లు.

—[illegible].

IN THE COURT OF THE DISTRICT MUNSIFF CHITTOOR.

O. S. No. 16 of 50

Minor KRISHNAMURTHY by next friend and mother ANDALAMMA —Plaintiff.

V. SRIRAMULU and others —Defendants.

Notice to 3rd Defendant.

PADMAVATHAMMA.

Please take notice, that the plaintiff in the above case filed the above suit, for a declaration of his title to the properties mentioned in the plaint schedule and for an injunction restraining Defendants 1 to 3 from interfering with plaintiff's possession and enjoyment of the same, and that the same stands posted to 16-6-50 for notice to you. If you fail to appear on the said date the matter will be heard and decided exparte.

—E. KALAPPA.

Pleader-Chittoor.

WANTED

For the Mokean Higher Elementary School, Y. M. C. A. Indukurpet, two Secondary Grade trained Teachers, good at Mathematics. Apply immediately to the Secretary, Y. M. C. A.

ఉబ్బసపు రోగము వకు




శాస్త్రయుక్తమైన చికిత్స

ఉబ్బసపురోగము చిటికలతోనూ మంత్రములతోనూ శరీరం విరమునైన ఔషధములతోనూ అప్పటికప్పుడు తగ్గినట్లు కనిపించినా ఈ మందులవలన అది దీర్ఘరోగముగా మారుట తప్ప ఏమియు లాభము లేదు.

పురోహిత శ్వాసహారి అనేక సంవత్సరములుగా వైద్య శాస్త్రమునకు తెలిసినదే. ఉబ్బసమునకు సరియైన శాస్త్రయుక్తమైన మందు యిదే అని అందరికీ తెలిసినదే. దగ్గు తీవ్రం అవుతుంది. క్రమక్రమంగా ఆరోగ్యం చేకూరుతుంది. ఈ పరిస్థితులు ...... శాశ్వతంగ నివారణ ...... సీసాలలో రు. 3/8.రు. ...... డాక్టర్

పురోహిత్ ఫార్మసీ

కొల్హాపూర్. యస్. యమ్.



పురోహిత శ్వాసహారి

స్టాకిస్టులు:-

పి. ఆర్. గోపాల్ చెట్టి - నెల్లూరు.

యోగ రత్నాకరము

ఆయుర్వేదగ్రంథములలో ముఖ్యమైనది ప్రథమ- ద్వితీయసంపుటములు రు13-౦౦ ఖర్చులు ప్రత్యేకము.

డాక్టర్ ఏటూరు శ్రీనివాసాచార్యులు

దండువారివీధి — నెల్లూరు.

కుష్టు ● బొల్లి

శరీరం మీద మచ్చలు - తెల్ల - నల్ల వ్యాధులకు గ్యారంటీచికిత్స.

క్యాటలాగు ఉచితము.

జి. వి. రెడ్డి & కో.,

"ధాన్య-లక్ష్మీమణ"

గోపాలపురం :: తూర్పుగోదావరి.

నమ్మకమయిన నగలవర్తకులు

గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనివి ఆర్డరుయిస్తే వెంటనే చేసి యివ్వబడును.

పక్షవాతమునకు

PARALYSIS CURE (REGD)

మామందు అమోఘముగా పనిచేస్తుంది. ఆవ్యాధి నుండి మిమ్ముల విముక్తులజేస్తుంది. దిగులుపడ నక్కరలేదు. వారం మందు రు 7/- లు.

బొమ్మా కేశవులు,

(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట—నెల్లూరు.

నెల్లూరు ముచ్చట్లు

—కొరవ—

పదకొండు స్థానాలు

క్రొత్త రాజ్యాంగం ప్రకారం నెల్లూరుజిల్లా 16,17,026 జనసంఖ్యకు శాసనసభ స్థానాలు 11 నిర్ణయించబడినవి. అనగా 1 లక్ష 47 వేల జనాభాకు ఒక స్థానమంతకు నిర్ణయమైనట్లు అర్థము. ఇదిగాక హరిజనులకు 2 స్థానాలు రిజర్వుచేసి.

జిల్లాలో 13 తాలూకాలు; 11 స్థానాలు. రెండు తాలూకాలను యితర తాలూకాలతో కలిపి వేయవలసి యున్నది. అవి యేవిగా వుంటవో!

తాలూకావారి జనాభా

1.	నెల్లూరు	2,12,945
2.	కందుకూరు	1,87,808
3.	కోవూరు	1,61,312
4.	కనిగిరి	1,49,752
5.	ఆత్మకూరు	1,20,752
6.	కావలి	1,18,951
7.	దర్శి	1,13,062
8.	గూడూరు	1,01,219
9.	ఉదయగిరి	1,09,803
10.	సూళ్ళూరుపేట	91,302
11.	పొదిలి	86,600
12.	రాపూరు	82,400
13.	వెంకటగిరి	81,120

తక్కువ జనాభాగలిగినవి పొదిలి, సూళ్ళూరుపేట, వెంకటగిరి, రాపూరు, యివి నాలుగు మాత్రమే. ఇందులో ఉత్తరాదిన ఒక తాలూకా యున్నూ, దక్షిణ ప్రాంతంలో 3 తాలూకాలున్నూ వున్నవి. ఉత్తరాది పొదిలి తాలూకాను చుట్టు ప్రక్కలున్న దర్శి, కనిగిరి, కందుకూరు వీటిలో దేనిలో కలిపినా జనాభా హెచ్చవుతుంది. దక్షిణప్రాంతం సూళ్ళూరుపేట, వెంకటగిరి కలిపితే 1,72,422 అవుతుంది. కావున యివి రెండు ఒకటి చేస్తారని వూహించవచ్చు. మరొకటి గూడూరు, రాపూరు కలిపితే 1,83,619 అవుతున్నది. రెండు స్థానాలూ దక్షిణప్రాంతాన సర్దుబాటు చేయడం అక్రమంగా కనిపిస్తుంది. ఉత్తరాదిన దర్శి, పొదిలి, రెండూ కలిపితే 1,99, 662 జనాభా అవుతున్నది. కావున గూడూరు, రాపూరు కలిపే దానికంటే, పొదిలి దర్శి కలిపితే దీనికంటే 16 వేల జనాభా మాత్రమే యెక్కువ వుంటుంది. ఐనా పరవాలేదు. కాబట్టి ఉత్తరాదిన ఒక స్థానమున్నూ, దక్షిణాదిన ఒక స్థానమున్నూ సరదడం బాగుంటుందేమో.

హరిజన స్థానాలు 2 వున్నవి. ఇదివరకు ఒక స్థానమే వుండినది. కాబట్టి గూడూరు డివిజన్ కు యివ్వబడినది. ఇప్పుడు 2 స్థానాలున్నవి గనుక ఒకటి గూడూరు డివిజనుకు, మరొకటి కందుకూరు డివిజనుకు యివ్వవలసివుంటుంది. కాని కొందరు కావలి డివిజనుకు యివ్వమంటారేమో! మొత్తానికి యీ అన్ని విషయాలూ నెల్లూరు జిల్లాలోని, జిల్లా కాంగ్రెసు సంఘం, జిల్లా కిసాన్ కాంగ్రెసు, జిల్లా జమీన్ రైతు సంఘం, జిల్లా వ్యవసాయ కూలీ సంఘం యిలాన్నీ సమావేశమై జిల్లాలోని అన్ని వర్గాల పెద్దలను, శాసన సభ్యులను సమావేశపరచి యేదైనా ఒక నిర్ణయంచేసి ఆ నిర్ణయాన్ని ప్రభుత్వానికి సూచించడం బాగుంటుంది. ఈ కార్యాన్ని జిల్లా కాంగ్రెసు నిర్వహించవలెనని కోరుచున్నాము.

ఒక ఆలోచన:—

ఈ స్థానాలను యీ క్రింది విధంగా విభజించవలసియున్నదని ప్రభుత్వ ఆలోచనలో వున్నట్లు వినికిడి. ఆ ఆలోచన యిది.

దర్శికి 1 స్థానం; పొదిలి, కనిగిరి తాలూకాలోని హనుమకొండ ఫిర్కా కలిపి 1 స్థానం; కందుకూరు, కనిగిరి తాలూకాలోని పామూరు ఫిర్కా కలిపి 2 స్థానాలు; ఉదయగిరి, కనిగిరి తాలూకాలోని పెదిరెడ్ల ఫిర్కా కలిపి 1 స్థానం; కావలి 1; నెల్లూరు, కోవూరు తాలూకాలు కలిపి 2 స్థానాలు; గూడూరు 1; సూళ్ళూరుపేట, వెంకటగిరిలో కొంత భాగం కలిపి 1; రాపూరు, వెంకటగిరిలో కొంత భాగం కలిపి 1 స్థానం. ఈవిధంగా విభజించవచ్చునట. అంటే ఉత్తరాన కనిగిరి తాలూకాను, దక్షిణాన వెంకటగిరి తాలూకాను చీల్చి యితర తాలూకాలతో కలుపుతారన్న మాట. హరిజనుల 2 స్థానాల విషయం యింకా తేలినట్లులేదు. ఈ సూచన ఎంతవరకు సరైనదో త్వరలో చూడవలసివుంది.

హరిజన గరల్సు హాస్టలు-స్థలం

హైస్కూలు- భవన నిర్మాణాన్ని గూర్చి కృషి జరుగుతున్నది. కొన్నిచోట్ల హాలులోపల నుంచి భిన్నాభిప్రాయం వెలువడుతున్నది. అవి స్పష్టంగా చెప్పడం మంచిదికదా?

హరిజన హాస్టల్సుగాని హాదేలు గాని ఆ కేవి ప్రత్యేకంగా వుండకూడదని మావాదం. ఇది చాలాకాలం ప్రత్యేకంగా వుండబోవుగూడ. కావున ఒకసంస్థకు భవనం నిర్మించేటప్పుడు భావి విషయాలుగూడ దీర్ఘంగా ఆలోచించిచేయడం మంచిది. ఈ భవనం ప్రత్యేకస్థలంలోగాక ఏదైనా స్త్రీ సంస్థలకు సంబంధించివుండడం మంచిది. ఇది ప్రత్యేకంగాగాక యితర హాస్టల్సుతో కలిపి చేసినప్పుడు యీభవనం వృథాగాకుండా చూడవలె. ఆధ్యాపకులతోనే యీ కట్టబోయే భవనం కస్తూరిదేవి విద్యాలయమునకు సంబంధించివుండడం మంచిదని మాసలహా. పోలీసుఆఫీసు, కస్తూరిదేవి విద్యాలయానికి మధ్యవుండే రోడ్డు యెత్తివేయబోతున్నారు. ఆప్రదేశాన్ని హరిజన గరల్సు హాస్టలుకయిచ్చి అక్కడ భవనమును నిర్మించిన యెడల వుత్తరోత్తర యేవిధంగాను చిక్కువుండబోదు. హరిజన గరల్సు హాస్టలు ప్రత్యేకంగా వుండబోక యితర హాస్టల్సుతో మిళితంచేసినప్పుడు యీభవనము అన్ని జాతుల పిల్లలకు, తగ్గుతేటుతో భోజనం ఏర్పాటుచేయుటకు వసతిగా వుండును. ఇప్పుడు కస్తూరిదేవి విద్యాలయములో ఒకతరగతి భోజనమునకు మాత్రమే అవకాశమున్నది. ముందు దినాలలో రెండో తరగతి భోజనానికిగూడ అవకాశం కల్పించి భరించలేని పేద పిల్లలకుకూడ వసతియివ్వవచ్చు. చదువులో ధనవంతుల బిడ్డలకంటే పేదపిల్లలే తెలివిగా చదువుతున్నారని అనుభవాన్ని బట్టి చెప్పవలసియున్నది. కావున పేదపిల్లలకు అవకాశం యివ్వడమంటే తెలివిగల పిల్లలకు అవకాశమివ్వడమని గూడ పర్యాయపదమవుతుంది. కావున యీ భవన నిర్మాణవిషయంలో ముందు దృష్టితో చూడవలసి యున్నది.

షష్ఠ్యబ్దపూర్తి మహోత్సవం

జీవితమంతా ఆధ్యక్షుడుగా వుండి, రంగి దేవదాసి పిల్లవంగా వున్న సంస్థకు జీవంలోని ప్రసన్నమ్మ గరిగించి అభ్యుదయ పంథాలో పెట్టిన మన ప్రముఖ న్యాయవాది చిర్రుకుల మాలకొండయ్య గారికి మా ధన్యవాదాలు.

కీసి చెర్కటకి బుచ్చిగుంట ఆదిశేషయ్యగారు యీ పండుగ నాలూరు దెబ్బను వాకవారు 12వేల రూపాయలు అపహరించి పరారీ అయినాడు. ఇతను యీ దెబ్బ గిండీ గుఱ్ఱపు పందెములకు పెట్టినాడని అంటున్నారు. యీరాగా గుఱ్ఱపు పందెములు నెల్లూరు వంధలేరులను యెంత మందిని దివాలా తీయిస్తున్నవో!

ఈదగాను గూర్చి జనకంలో పోలీసువారింకా కాలిబాట యింతవరకు శోధన ఫలితం కన్పిస్తున్నట్టు లేదు. పోలీసు రెండువర్గాలలో పక్షపాతం నున్న దని మనం అనవలసి వుంటుంది. మేము పోలీసులకు కాలంటి పంతం పాపిష్టాన్ని యివ్వవలెననే వుద్దేశముతో వుంటేవారము- వున్నవారము. కావున యీ మాట అనవలసివస్తున్నది.

టవునులో రివాల్వరుతో ఒక హోటలుపై దాడి జరుగుతున్నారు. దీనివల్ల జమాబందారీ పోర్టరు కల్గినవారికి గూడ ఆశ్చర్యకరమవుతున్నదని మా వుద్దేశం.

అష్టావధానము

శ్రీ కోమల వెంకటస్వామిగుప్తగారి అష్టావధానం గత 26 తేది నెల్లూరు స్టోనుహౌస్ పేటలో శ్రీ దుర్గా శర్మగారి అధ్యక్షతన జరిగింది. వయసులో పెద్దవారైనా ఆవధానం చక్కగా నిర్వర్తించినారన్నారు. రెండు నాటకపద్యాలు గూడ సహాయకరంపబడినవి. పరిచేత ఏదైనా వృత్తరించే గ్రంథం వ్రాయించడం బాగుంటుందని. నాలికపోయే అవధానాలతో యింకా సిద్ధి పరీక్షా కాలంలో పరీక్షించడం సబబు కాదేమో అనుకుంటాను.

ఆర్. యస్. యమ్.

ఆర్. యస్. యస్. ఉపాధ్యాయుల శిక్షణ నెల్లూరులో మే 8 తేది నుండి 28వరకు 25 దినములు జరిగినది. 600 మంది ఉపాధ్యాయులకు శిక్షణయివ్వబడింది, ఒక్కొక్కరికి రు 40 ల వంతున భోజన చార్జీలు యిచ్చినవారే భరించారు. 30 వేలు ఖర్చు అయివుంటుంది. ముఖ్యదినోత్సవం కాకపోతే యీపనులకిచ్చిన యీ శిక్షణ ప్రశంసింపతగినదే.

గూడూరు దొంగతనం

ఆల్లూరు 35 వేల పోలీసు బయటకు రాలేదు. నెల్లూరు 12 వేల కొల్లగొట్టిన గూడూరులో. గూడూరులో 24 రాత్రి మైకా యిన్స్పెక్టరు కామేశ్వరరావు యింటి తాళాలు మంగళసూత్రాన్ని గూడ లాక్కుపోయారు. ఆరాత్రి పోలీసు ఆయన యింట్లో జొరబడి వరుసతో కట్టు వస్త్రములమూ తొలగించి భోజనాది ఉపకరణములతో సహా దొంగలించారట. దొంగతనాలు సంఖ్య యిట్లే పెరిగిపోతున్నది. కారణమేమో తెలియడం పోతున్నది.

నూలు బ్లాకు మార్కెట్టు

నూలు ఎక్కువధరకు అమ్మినాడని వసువు కొంబత్తిపాళ్యంగారిని, యితని తమ్ముణ్ణి అరెస్టుచేసి రామాపురంరోడ్డు విడిచిపెట్టినారు.

కోవూరు తా॥ రైతు సభ

29 తేది కోవూరు తాలూకా రైతు, కూలీ, ఆదివాసుల సభ కెల్లోరు ఆజమాయిషీ క్రింద జరిగింది. కల్లోరు రాజాలవంటివారి పర్సనల్ అసిస్టెంటు సంగం బాబుగారు అధ్యక్షత వహించారు. రైతులు కూలీలు అధికారులు సహకారం సంపాదించుకోవడం కర్తవ్యాలను గూర్చి వుపన్యసించడం జరిగింది. ఈ పద్ధతి బాగున్నది.

చిత్తూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 456/46 E. P. 492/49

రామిరెడ్డి పోట్లమనాయుడు ... —వాది

వల్లమూడి చెంగమనాయుడు ... —ప్రతివాది

ప్రతివాది భూములు చిత్తూరు తాలూకా పోటుకనమల గ్రామమునకు చెందినవి. 28.6.50 తేది చిత్తూరు డి॥ ము॥ కోర్టులో బహిరంగముగా యేలంవేయబడును.

—కే. శివరామాచార్యులు—వాదికీలు.

జమీన్ రైతు

సంవత్సరం చందా 6—4—0

విడిప్రతి 0—2—0

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సూచన

[4 వ పేజీ తరువాయి]

పొందవలెను.

ప్రజారక్షణదళాలు, లేదా, సేవాదళాలు తగినంత హెచ్చుగా, అనుభవంగా లక్ష్యాలను కష్టనష్టములకు వోర్చి, ప్రజారక్షణ సాధించాలంటే, వారందరికి తగినమైన, బలమైనఆయుధ బలం సత్వరంగా కల్గించి, అప్పుడు తగిన శిక్షణ లభ్యమగు వారికన్నా, వారికన్ని విధాల ప్రోత్సహించుట ప్రభుత్వ ధర్మము.

పోలీసువారితో ప్రజలెవ్వరికైనా యీనాటి కమ్యూనిస్టునిరోధక కార్యక్రమమందు వివాదములు కల్గినా పొత్తిడికల్గినను అందుగురించి సమగ్రమైన, పరిమస్ఫుకరమైన ఆలోచన, విచారణ జరుగువరకు, కాంగ్రెసువారుగాని, పత్రికలవారుగాని, ప్రచురణలకు ఇవ్వవద్దని ప్రార్థించుచున్నాము.

ఎప్పుడెప్పుడు, ఎచ్చటెచ్చట, ఏలాంటి రాత్రి డిగాని, వివాదముగాని పోలీసువారితో కల్గినా, ఆయాప్రజలు, వారికి సంబంధించిన కాంగ్రెసు కమిటీలవారు వెన్వెంటనే, బాధ్యతకల్గినరిపోర్టులను తయారుచేసి, వాటికాపీలు జిల్లాపోలీసు సూపరింటెండెంటు, కలెక్టరు, జిల్లా తాలూకా కాంగ్రెసుసంఘములకు పంపించ కోరుచున్నాము. పత్రికలవారి కందినరిపోర్టులను ముందుగా ఆయా జిల్లాకాంగ్రెసు సంఘాలకు దయతో పంపించ కోరుచున్నాము. ఇటుల తమకు అందినరిపోర్టుల గురించి వెన్వెంటనే జిల్లా, తాలూకా కాంగ్రెసు సంఘాలవారు తగిన విచారణలను చేయించి, అవసరమైన వివరములు స్థానికాధికారులకు తెలియచేసి, అవసరమైనచో మంత్రులతో చర్చించుటకై రాష్ట్ర కాంగ్రెసు హైకమాండ్ కమిటీ, నిదుబ్రోలుకు వ్రాయవలెను. మంత్రులుకూడా యెప్పటికప్పుడు యిట్టిపోలీసు—ప్రజా వివాదముల గురించి తగిన శ్రద్ధచేస్తూ ప్రజలరక్షణము యీనాటి కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వముయెడల తృప్తి హెచ్చుగా కల్గునట్లు, అసంతృప్తి యేమాత్రము కలుగకుండునట్లు దయతో జాగ్రత్తపడకోరుచున్నాము.

ఇప్పటికప్పుడే కమ్యూనిస్టు దాడులు, దురాగతాలకు లోనుగాకున్న గ్రామాలను సురక్షితపరచుకొని, కమ్యూనిస్టుల పొత్తిడి కలుగకుండా చేసికొనుట ప్రజల ధర్మము గనుక, తమ యువజను లందరిని ప్రోత్సాహపరచి, కాంగ్రెసు సేవాదళాలను నిర్మించుకొని, వారికి తగిన శిక్షణ యిప్పించుకొని, తమ గ్రామాలను రక్షించుకొనుటకు పూనుకోవలెనని హెచ్చరించుచున్నాము.

కాంగ్రెస్ సేవాదళ సభ్యులు ఆఫీసర్లు ప్రజాసేవ యందు ముందంజవేస్తూ, స్థానిక పార్టీలలో చేరక, ప్రజాసేవకులైన వారందరి యెడల ఆదరము కల్గి, సంఘ విద్రోహులు, వారికి సహాయము చేయుచున్న వారి నొకకంట కనిపెట్టియుంటూ, వారి లిస్టుల తయారు చేయుటలో స్థానిక కాంగ్రెసు వారితో పోలీసు వారితో సంహకరించవలెను.

సేవాదళ సభ్యులైన వారి ప్రవర్తనతో అతృప్తి కలిగిన వారెవ్వరైనా వుంటే వెన్వెంటనే బహిరంగ ప్రకటనలకు పూనుకోవరాదనియూ, ఆ అసంతృప్తికి కారణములు సోదాహరణముగా స్థానిక సేవాదళ ఆఫీసర్లకు రిపోర్టు చేయవలెనని కోరుచున్నాము.

కాంగ్రెస్ సంఘములన్నియు సేవాదళ నిర్మాణము చేయుట, ప్రోత్సాహపరచుట తమ ప్రథమ ధర్మముగా పరిగణించుకోవలెనని హెచ్చరించుచున్నాము.

అన్ని జిల్లాలలో కూడా, కాంగ్రెసు వారు కులం, తరతమ ప్రముఖ ప్రజాసేవకులతో కూడిన "కమ్యూనిస్టు దురాగత నిరోధక సంఘముల" నేర్పరచవలెను. ఈ సంఘముల సలహా సంప్రదింపులపై, గ్రామములందు, తాలూకాలలో యేర్పడు వివాదములు, సందేహముల తీర్పుటకు జిల్లా అధికారులు పూనుకొనవలెను. ఇట్టి సంఘములు ప్రజల మధ్య తీవ్ర ప్రచారము చేయుటకు అవసరమగు, సంచార సౌకర్యము లన్నిటిని ప్రభుత్వము కల్పించుచుండవలెను.

పల్లెటూళ్ళు

(3 వ పేజీ తరువాయి)

దూరమునుండి తమ్మువరగుటచేతను, చాలా గ్రామాలకు పొరుగుల ఆగుటవల్ల. నూతన కాలువను దానిలో ఒక భాగంగా త్రవ్వుటకున్న. ప్రత్యేకమైన చెక్కల కాలువను తేపూరు నదీవ ప్రదేశమునుండి త్రవ్వుటకు పూర్తమంగా భావించి పి. డబ్ల్యు. డి. అధికారులు ఎస్టిమేట్లు తయారుచేసి, లెవల్సు వగైరా కార్యక్రమములంతా పూర్తిచేసి, ప్రభుత్వముమతి కొరకు పంపినట్లు తెలుస్తున్నది. కాని యింతపని జరిగినకూడా చీలు కాల్వలు త్రవ్వించుట వగైరా పనులు పూర్తిచేయబడలేదు.

అధికారులు పైసాధక బాధకాలను గమనించగనే రైతులను తొందర ఆయకట్టక్రింద సాగు చేయమంటారు. పై పనులన్నీ పూర్తికానిదే రైతులేవిధముగా సాగుచేయగలరో తెలియకున్నది. వ్యవసాయం అదను సమీపిస్తున్నది. పెద్దపనులన్నీ పూర్తయి, చిల్లర పనులు కాకలేవున్నందున యింత డబ్బు వెచ్చించినకూడా సాగునీళ్ళు పోతున్నది. కావున ప్రభుత్వం యిది గమనించి, తేపూరు నదీవ ప్రదేశమునుండివచ్చు కాల్వను అదనులోపల త్రవ్వించి, చీలు కాల్వలు మొదలగు పనులుచేయించి, యీసంవత్సరమైనా సాగుకు వుపయోగించేలాగు చేయప్రార్థన. లేకుంటే అటు ప్రభుత్వ అధికాహార ప్రణాళిక భంగంగావడమేగాక, రైతులూ నష్టపడవలసి వుంటుంది.

—మండి వెంకట రాఘవరెడ్డి
జిల్లా కాంగ్రెస్ సభ్యుడు.

*** *** ***

కుల్లూరు

గత 29 తేది యువజనసంఘం స్థాపించబడింది. శ్రీ లక్కా కుల వెంచయ్యయ్యగారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో, అధ్యక్షుడు, అంజే చెన్నప్ప శెట్టిగారలు యువజనసంఘ ఆవశ్యకతను గూర్చి ముచ్చటించిరి. ఈ సంఘము నకు దినపత్రిక తెప్పించుటకు సంవత్సర చందా యిచ్చిన చెన్నప్ప శెట్టిగారికి, ప్రోత్సాహకులకు కృతజ్ఞులము. —యువజనసంఘం.

కావలి

కావలి సినిమాహాలు, జయహింద్ టాకీసును విజయవాడ లక్ష్మీటాకీసు ప్రొప్రయిటరు శ్రీ వుద్ది రామకృష్ణరావు గారలు తీసుకొని క్రొత్త ప్రొజెక్టరును పెట్టించి, శబ్దము, వెలుతురులలో ఇది వరకున్న లోపాలను సవరించారు.

—ఒక సినిమా ప్రేక్షకుడు.

వినగల్లు

5-6-50 తేది మధ్యాహ్నం చిల్లర రైతులకు సంబంధించిన 10 యిళ్లు కాలిపోయాయి. 13 పుట్ల ధాన్యం, 9 పుట్ల మిరపకాయలు, నాగలి బండిదగులబడినవి. సుమారు 15 వేల రూపాయల నష్టముంటుంది. నీటితోటి త్వరగా ఆర్పవాలా అంటే ఎక్కడో కొండకు వుండే బావులు. ఫైర్ యింజన్లకొరకు నెల్లూరుకు చెప్పి పంపడామా అంటే దారి దొంకా లేక క్షేమముగ వుండే గ్రామం. అధికారులు శ్రద్ధ వహించి యీ గ్రామానికి రోడ్డువేసి పుణ్యంగట్టుకోండి.

ఆహారపదార్థాలను దుర్వినియోగంచేస్తే మనకష్టం శిక్షిస్తున్నదే, వేలప్రజల నోటికాడిదూడు లేసే యీ అగ్నిహోత్రుని అత్యాచారాన్ని అరికట్టుటకు మనవూళ్ళ రాజ్యాంగంలో తగిన ఏర్పాటు లేదా!

—బండి దయాకరరెడ్డి.

కూర్మనాథపురం

మాది యింతపెద్ద గ్రామమైనా. త్రాగేదానికి మంచినీరు గతిలేదు. చెప్పుకొంటే పరువుపోతుంది! మంచి నీళ్ళకొరకు 2, 3. మైళ్ళదూరం వరాయి గ్రామాలకుపోయి తెచ్చుకోవలసి వస్తుంది. ఒక మంచినీటి బావిని ప్రసాదించమని ప్రభుత్వాన్ని ప్రార్థించుచున్నాము. కాని దయరాలేదు. మరొక ధారవరిలోనుండి ఒక కాల్వ మా గ్రామానికి వస్తుంది వది. అదికూడా ఎండిపోయింది. ఈ ఎండల తీవ్రతకు దానికి నీటి బొట్టులేకుండా పోయింది. దానికేనా? అధికార్లు యిది గమనించి. మాకు వెంటనే ఒక బావి కాంక్షతోచేసి సహాయపడ ప్రార్థన.

—ఏ. వెంకటసర్వయ్య

పాగోడు

కాపురము సారా యి కొల్లపోయినట్లుగా అమ్ముడుబోతున్నది. ఉత్పత్తిస్థానంకూడా మా గ్రామమే. ప్రొహిబిషన్ వారువచ్చి, అవసరమైన చోట్ల తనిఖీచేసి, తయారుచేసే చోట్లకు పోకుండా రావడంతో గ్రామస్తులు అన్యథా భావిస్తున్నారు. మద్యనిషేధశాఖ అప్రమత్తతో వ్యవహరించకపోతే ప్రభుత్వం వచ్చేఆదాయాన్ని పోగొట్టుకోడం తప్ప ప్రయోజనమేమి?

—గ్రామస్థుడు

గుడిపాడు

చిరమన ఫిర్కా వ్యవసాయ కూలిసభ శ్రీ చిన్నయ్యగారి అధ్యక్షతన జరిగింది. అధ్యక్షుడు కూలీలకు ధనవంతుల ఆధిపత్యం, కమ్యూనిస్టుల పొత్తు పనికిరాదని హెచ్చరించిరి. శివాయి 45 ఎకరాలు, పొరుగులకు అనుకూలంగావున్న ఫారెస్టు పోరంబోకు 200 ఎకరాలు ఆనాధీనానికి మార్చి వ్యవసాయ కూలీలందరికి సాగుకుయిప్పించవలసిందిగా కోరుతూ తీర్మానించారు.

—కి. వి.

రైతుపంచాంగం

దేశారిష్టము

బుధ శుక్రులయందు రవి సంచారముకలన, దేశీయపాలనలకు క్లిష్టస్థితులు యేర్పడుచుండును.

వర్షం

జూన్ నెల 13, 14, 15 తేదీలయందు చంద్ర బుధ శుక్రులు వృషభరాశి సంచారము, మంచి వర్షము కురియును.

కార్తె

జూన్ నెల 21 తేది తెల్లవారు జామున ఆర్ద్రకార్తె ప్రవేశం—యీ కార్తెయందు పునాశ పైరు చేయుటకు రజిమి ఆరిక, ఆముద, సజ్జ, జొన్నలు ఇత్యాదులు—

శూన్య మాసము

జూన్ నెల 16 తేది నుండి జూలై నెల 15 తేది వరకు. మిథునరాశిలో కూడిన అధిక ఆషాఢము. యీ నెలయందు సూర్యసంక్రమణం లేనందున శుభ కార్యములు చేయరాదు— జూలై 10 వృషభం, ఆగస్టు 19 తేదీవరకు

గం—ని	గం—ని
5 _ 32	6 _ 24

జూన్ నెల

10 శని దశమి ప 11-14 గం. వరకు; 11 ఆది ఏకాదశి ప 12-54 గం॥ వరకు; 12 సోమ ద్వాదశి ప 2-48 గం॥ వరకు; 13 మంగళ త్రయోదశి సా॥ 4-52 గం॥ వరకు; 14 బుధ చతుర్దశి సా॥ 6-48 గం॥ వరకు; 15 గురు అమావాస్య రా॥ 8-31 గం॥ వరకు; 16 శుక్ర అధిక ఆషాఢ శుద్ధపాడ్యమి రా॥ 9-58 గం॥ వరకు.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.



డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియును బలమును
ఆరోగ్యము నిచ్చును.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో
O. S. No. 126 of 1950

వాదులు:— చెరుకుమూడి లక్ష్మీనరసింహం, అయితా రామయ్య. Represented by two of its partners, చెరుకుమూడి లక్ష్మీనరసింహం, వగైరా సాకిన్ నెల్లూరు స్టోన్‌హౌసుపేట.

ప్రతివాది:— The National Produce Supply Company L.T.D తరుపు Managing Director దువ్వూరు వెంకటకృష్ణారెడ్డి—సాకిన్ — కోవూరు తా॥ గుండాలమ్మపాలెం.

ఈనెంబరు దావాలకు ప్రతివాదిపలన పేరగల బాకీని రాబట్టుకొనుటకుగాను దావా వేసినందున ఈ దావా ప్రతివాదికి నోటీసుమీద తేది 26-6-50 తేదికి వాయిదా వేసియున్నారు. ఆ తేదికి ప్రతివాది హాజరై అక్షేపణలున్న తెలియచేసుకోవలెను.

—ఎ. రామనాథం—ప్లీడరు.

గనోక్యూర్
అన్ని సెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ రాజమండ్రి

రాజేంద్రప్రసాద్ తీర్పు

(3 పేజీకొరవ)

చెప్పబడింది. ఆయన 21.11.46 తేదీన సెంట్రల్ బ్యాంక్ అఫ్ - ఇండియా, కలికట్ బ్రాంచిలో ఒక చెక్కు కూడా ప్రకాశం గారికి ఇచ్చినట్లు కూడా తెల్పబడింది.

1946 మార్చి నెలాఖరులో "చీఫ్ కన్సర్వేటర్ - అఫ్ ఫారెస్టు" - వార్ టింబర్ సప్లయి సందర్భంలో ఫారెస్టు యుటిలైజేషను ఆఫీసరుతో సహకరించి పనిచేసిన కేరళా టింబర్ సప్లయి కార్పొరేషన్ వారు, సైలెంట్ వేలీ యున్నూ దాని పరిసర ప్రదేశాలలోనూ పది పది హేనేండ్ల కాలంనుంచీ పనిచేయవలెనని కోరు చున్నదని తెలిపారు. క్రొత్తగా ప్రారంభింప బడిన, మనుష్య నివాసంలేని ఇటువంటి అడవుల అభివృద్ధి కార్యానికి కొన్ని ఏండ్లపాటు పనిచేయగల ఒక సుస్థిరమైన కేరళా టింబర్ సప్లయి కార్పొరేషనువంటి సంస్థ వుండటం లాభదాయకమని కూడా ఆయన తెలిపాడు.

గవర్నమెంటు యీ సూత్రాన్ని అంగీకరిస్తే, కావలసిన వివరాలన్నీ లేఖవేయవచ్చునని అన్నాడు. 1946 జులైలో హోప్ టింబర్ సిండికేట్ యొక్క మేనేజింగ్ భాగస్థుడు సైలెంట్ వేలీ ఫారెస్టును న్యాయమైన 'రాయల్టీ' తీసికొని కంట్రాక్టుకు తమకు యివ్వవలసిందని అటవీశాఖ మంత్రి శ్రీ వీరాస్వామికి దరఖాస్తు పెట్టుకొన్నాడు. అసెలలోనే ట్రినిటీ ట్రేడింగు కంపెనీ కూడా దానికోసమే ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకొన్నది. ఈ రెండు పిటీషన్లను సి. సి. యఫ్. గారికి పంపించారు. ఆయన ఆ ప్రదేశాన్ని పరిశీలించి సైలెంట్ వేలీ లీజు విషయమై వివరంగా 'ప్రిపోజల్సు' పంపించాడు. టెండర్లు పిలవమని, అందులో ఒక సూచన.

హోప్ టింబరు సిండికేట్ విషయంలో దర ఖాస్తుదారు ఎలాంటి తనకు తెలియదని అతను చెప్పాడు. ఈ హోప్ టింబరు కంపెనీకి పశ్చిమ తీరాన కొంత చేరువ్యాపారముండినదని, యుద్ధ కాలంలో నిలంబూరు వ్యాలీ ఫారెస్టులో కొంత పనిచేస్తుండినారని, ఫారెస్టు యుటిలైజేషన్ ఆఫీసర్ మూలంగా తెలుసుకొన్నాడు. తగిన ఆర్థిక స్తోమతు, అనుభవము కలదని ప్రభుత్వానికి నమ్మకం కుదిరితే, న్యాయమైన పద్ధతిలో రాయల్టీ, అగ్రిమెంటులోని షరతులకు ఒడబడితే లీజుకు యివ్వటంలో తనకేమి అభ్యంతరం కనపడ లేదని ఆయన తెలియచేశాడు. ట్రినిటీ ట్రేడింగు కంపెనీకి సంబంధించి చేరువ్యాపారంలో వారికి అంతగా అనుభవంలేదని ఆయన రిపోర్టు చేశాడు. తర్వాత, సూచనలు సెక్రటేరియట్‌లో పరిశీలింపబడినవి. సి. యఫ్. ఫారెస్టు ప్రధాని శ్రీ ప్రకాశంగారలకు పంపిస్తూ డెవలప్‌మెంటు సెక్రటరీ టెండర్లకై ప్రకటించవలెనని, వచ్చిన టెండర్లలో అన్నిటికంటె ఎక్కువదైన టెండరును ప్రభుత్వం అంగీకరిస్తుందని హామీయివ్వదని విశదపరచవలెననియు, టెండర్లను త్రోసిపుచ్చవలెనని, ప్రభుత్వం తలచిన యెడల హోప్ టింబర్ సిండికేటును ఈపనికి వినియోగించుటకు తగినదిగా నిర్ణయించుకొనుటకు ముందు కొన్ని ప్రశ్నలకు జవాబులివ్వమని అడగవలసినట్లున్నా, సూచించాడు. మరియు, ప్రభుత్వము ప్రత్యేకంగా ఒక్క కంపెనీనే ప్రోత్సహించుచున్నారను అపోహకు తావివ్వకుండా ట్రినిటీ కంపెనీనికూడా ప్రశ్నావళికి ప్రత్యుత్తరాలు యివ్వమని అడగవలసినట్లుకూడా సూచించాడు. హెచ్. యం. ఫారెస్టు, శ్రీ వీరాస్వామి సి. సి. యఫ్. గారు, ట్రినిటీకంపెనీ యిదివరకు పని చక్కగా నెరవేర్చలేదని రిమార్కు చేసి వున్నాడుగనుక, యిప్పుడు మరలా ట్రినిటీ కంపెనీని ప్రశ్నావళికి ప్రత్యుత్తరాలివ్వమని అడుగుట కేవలం నిరర్థకమని టెండర్లను త్రోసిపుచ్చవలెనని చివరిగా ఉత్తర్వులు జారీచేసినాడు. అప్పటికే హోప్‌టింబరుకంపెనీ ప్రశ్నావళికి ప్రత్యుత్తర మిచ్చియుండెను. అందువలన వారితో సంప్రతింపులు జరుపమని ఉత్తర్వు యిచ్చెను.

ప్రధాని ప్రకాశంగారు హోప్ టింబరు సిండికేటుకు లీజుకు ఇచ్చుటకు అంగీకరిస్తూ, సి. సి. యఫ్.ను ఆ కంపెనీతో షరతులను గూర్చి సమాలోచించుటకై ఉత్తర్వు చేశాను. ఆ విధముగా ఉత్తర్వులు జారీ చేయబడి హోప్ టింబర్ కంపెనీతో ఒడంబడిక కుదుర్చుకొనబడెను. ఒడంబడికలోని రెండవ క్లాజు ప్రకారం, కలప వర్గాలకు నిర్ణయించబడిన ధరలను ప్రతి రెండేళ్ళ కొకసారి పునర్నిర్ణయించవలసియుండెను. మొదటి పునర్నిర్ణయము (రివిషన్) 1949 మార్చిలో జరగవలసియుండెను. మొట్టమొదట నిర్ణయించిన రేట్లు, తర్వాత రవైజు చేయబడిన రేట్లు రెండింటిని పట్టీ దీనితో జతపరచబడింది. రివైజు చేయబడిన రేట్లను సిండికేటు ఒప్పుకొన్నది. రెండేళ్ళ తర్వాత, 1949 మార్చిలో ఫారెస్టు డిపార్టుమెంటువారిచే ఆ ప్రదేశమందు పరిశీలనార్థంగా జరిపిన అమ్మకపు ధరలను ఆధారంగా తీసుకొని వివిధరకముల సామానుకు నిర్ణయించబడ్డ రివైజ్డు రేట్లకున్నూ, అసలు రేట్లకున్నూ చాలా తేడా కనిపించింది.

ప్రకాశంగారు, అభియోగం, శుద్ధ అబద్ధమైనదనియు విద్వేషజనిత మైనదనియు, కసితో కల్పించబడ్డదనియు, కంట్రాక్టు షరత్తులు, నిబంధనలను తెలుసుకోకుండా చేయబడిన దనియు, ప్రకటించిరి.

సైలెంటు వేలీ అడవి నిర్మానుష్యమైన దూర ప్రదేశంలో, అనారోగ్యకరమైనచోట వుండటం వల్ల కేరళటింబర్ సప్లయి కార్పొరేషను వారికి పది పదిహేనేండ్ల దీర్ఘ గడువుతో కౌలుకు ఇవ్వవలెనని చీఫ్- కన్సర్వేటర్ అఫ్- ఫారెస్ట్సు (సి.సి.యఫ్) గారు కోరినట్లు ప్రకాశంగారు చెప్తున్నారు.

ప్రభుత్వం, ప్రదేశ స్వభావ విస్తీర్ణాలను గమనించి ఏలంవేయటానికి టెండర్లు ప్రకటించాలని పట్టుబట్టక, సి. సి. యఫ్ గారి సలహాలను స్వీకరించింది. కౌలుకోసం దరఖాస్తుచేసిన మూడు కంపెనీలలో, కేరళ టింబర్ కార్పొరేషను దానికై అదే రద్దుపరచబడింది. ట్రినిటీ ట్రేడింగు కంపెనీకి కలపవ్యాపారంలో అనుభవంలేదు. ఇంక వుండేది హోప్‌టింబరు కంపెనీ ఒక్కటే. దీనికి చీఫ్ కన్సర్వేటర్ గారు సూచించిన నిబంధనల ప్రకారం కౌలుఇవ్వబడింది. ఆయనచేత సూచింపబడి ప్రభుత్వం అంగీకరించిన నిబంధనలలో ఒకటి ప్రతిరెండేండ్లకూ ధరలను మరలానిర్ణయించవలెనని దానికి సంబంధించిన డిపార్టుమెంటు సూచించిన దానికి వ్యతిరేకంగా ధరలు నిర్ణయించబడ్డాయని నిందించడం తప్పు, ఫారెస్టు డిపార్టుమెంటుకు, హోప్‌టింబర్ సిండికేటుకు మధ్యజరిగిన సంప్రదింపుల ఫలితంగా, అనాటి బజారుధరల ననుసరించి ధరలు నిర్ణయింపబడినవి.

మూడు సందర్భాలలో రేట్లు ఖచ్చితంగా హెచ్చుగా వున్నాయని. దీనికి కూడా పరిసర అరణ్యాలలోని ధరలకంటె తక్కువ లేదని, చీఫ్ కన్సర్వేటర్ తెలియచేశాడు. రేట్లు కేవలం వాదుకు అనటం పొరపాటు. ఈవిషయం శాసన సభలో రెండుమార్లు తీసికొనరాబడి, జరిగిన చర్చ అడవుల మంత్రిచే ఖండింపబడింది.

తాను లంచము తీసుకొని సైలెంటువేలీ ఫారెస్టును కంట్రాక్టుకు ఇచ్చినట్లు మోపబడిన నిందకు అతికించాలనే ఉద్దేశ్యంతోనే ఈ నింద ప్రత్యర్థి యోగంగా తనపైన వేయబడిందని ప్రకాశంగారు అంటున్నారు. లంచము తీసికోవటం అబద్ధం. అది త్రోసిపుచ్చబడింది. ఈ నిందమోపిన వారి విషయమై విచారణ జరగవలెనని ప్రకాశంగారు కోరుతున్నారు. ప్రకాశంగారి మంత్రి వర్గంపై మోపబడిన ఈ అభియోగం నిరాధారంగా అగు పిస్తున్నది. అటువంటి విషయాలలో మంత్రులంతరూ విచక్షణ కలిగి వుండాలి. ఒక మంత్రి నిర్ణయాన్ని ప్రతిదాన్ని సందేహంతో చూస్తూ విచారణీయమైన అంశంగాచేస్తూవుంటే ఏపనిజరగటం కూడా దుస్సాధ్యమై పోతుంది.

* * *

అభియోగాలన్నీ జాగ్రత్తగా పరిశీలింపబడినవి. ప్రధాని శ్రీ టి. ప్రకాశం ఆయామంత్రుల స్టేటుమెంటులు, ప్రధానిపంపిన కడసారి రిపోర్టు అన్నీకూడా వివరంగా గమనించబడినవి. అభియోగం కల్పింపబడిన స్వరూపాన్నిబట్టి, అవి మిక్కిలి ప్రతివాదకరమైనవిగానూ, ప్రాముఖ్యమైనవిగాను కన్పిస్తాయి. వాటి సందర్భాలను, సత్యాలను దగ్గరగా పరిశీలించిచూస్తే మరలా విచారణ జరపవలసిన ఆవశ్యకతే కనిపించదు. అభియోగాలన్నింటినీ గమనించి చూచిన పిమ్మట ఒకరి మనస్సులో ఏర్పడగల గాఢాభిప్రాయం అదే. కొన్ని సందర్భాలలో ఏ అభియోగానికి కాని, ప్రతిసూచకమైన సాక్ష్యం అసలులేదు. కేవలం సందేహాన్ని కలిగిస్తూనూ మోపబడేనింద విచారణ చేయుటానికి తగినంత అవకాశం కలిగించదు. కాని గుర్తుంచుకోదగిన విషయమొకటి మాత్రం వున్నది. మంత్రులు చేయునట్టిపని ఆయా ప్రత్యేక విషయాలకు సంబంధించిన చట్టాలకు ఆచరణ విధానానికి సమగ్రంగా లోబడి వుండదమేగాక, యోగ్యమైన వానికేవనికిగాని ఏలాటి సహాయకరమైన సందేహాన్ని కాని కలుగచేయుటకు తావివ్వరాదు.

ఈవిషయాన్ని ఇంతటితో త్రోసిపుచ్చి అభియోగాలను ఫైలులో చేయవలెను. ఇన్నాళ్ళపాటు ఈవిషయం పూర్తిగాకుండా పడివుండినందుకు చింతింపదగినది. కాని అభియోగములు ఎక్కువగా వుండటం, అవసరంగా పరిశీలించవలసియుండిన కాగితాలు విపరీతంగా వుండటంవల్ల ఎక్కువకాలం కావలసివచ్చింది.

సం॥ రాజేంద్రప్రసాద్
19.1.50.

* * *

మేము డా॥ రాజేంద్రప్రసాద్ గారి రిపోర్టుతో సామాన్యంగా ఏకీభవిస్తూ ఆయన తేల్చిన సారాంశాన్ని ఆమోదిస్తున్నాం. ఆయన రిపోర్టులోని ఒక ముఖ్యమైనవిషయం ప్రత్యేకంగా శ్రద్ధతో చూడదగినదని మేము సూచిస్తున్నాం.

"మంత్రులు చేయునట్టిపని ఆయా ప్రత్యేక విషయాలకు సంబంధించిన చట్టాలకు, ఆచరణ విధానానికి సమగ్రంగా లోబడి వుండడమేగాక యోగ్యమైన వానికే పనికిగాని ఏలాటి సహాయకమైన సందేహాన్ని కాని కలుగచేయుటకు తావివ్వరాదు" అని ఆయనచెప్పాడు.

రిపోర్టులో తెల్పబడిన కొన్ని విషయాలు మంత్రుల బంధువులకు పర్మిట్లు ఇవ్వడం, లేదా అప్పులు ఇవ్వడం అనేవాటికి సంబంధించి వున్నాయి.

సాధారణ కార్యక్రమం అనుసరించబడిందని రాజేంద్రప్రసాద్ నిరూపించాడు. మంత్రుల బంధువులు పర్మిట్లు మొదలైన వాటికి దరఖాస్తు పెట్టుకోటానికి వీలులేదని పూర్తిగా త్రోసిపుచ్చరాదు కూడా వివరికైనవది. కాని అలాంటి సందర్భాలన్నీ ప్రత్యేకంగా పరిశీలించదగినవి. మంత్రులు తామే స్వయంగా వాటి విషయంలో జోక్యంచేసుకోకుండావుండేవుంటే బాగుండేది. ప్రధాని, లేదా మంత్రివర్గం ఆ సందర్భాన్ని నుపరించి వారివారి యొక్క సంతకాలను వీలయినంత శీఘ్రపదకాలనే కాగితాలను అందజేయుటంమంచిది. ఇకపైన ఈ పద్ధతి అనుసరించబడునని నమ్ముతున్నాం.

సం॥ జవహర్‌లాల్ నెహ్రూ,
7-2-1950.

సం॥ వల్లభాయిపటేల్,
8-2-1950.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము

చింతలూరు.

శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధము లభించును.

బ్రాంచి: ట్రంకురోడ్డు - నెల్లూరు.

'నేతాజీ అమ్లా' హేరాయిల్

వెల్లదనము నివ్వును — కండ్లు మంటలు పోగొట్టును
అధికశ్రమ — వేదివలనకల్గు తల — మాడు నొప్పులను పోగొట్టును
వనమూలికలతోకలిసి సువాసన చేర్చబడియున్నది.

అన్ని షాపులలో దొరకును

ఏజంట్సు: సీతారాం జనరల్ స్టోర్సు ఏజన్సీస్,
బెజవాడ - సికింద్రాబాద్ - బరంపురం

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును.

డాక్టర్ పిల్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,

11, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 1, సారంగపాణిగోపిల - దూర్పువీధి.

తిరుమూనాపల్లి బ్రాంచి: 15, పుగళియాపిళ్లైవీధి - తెప్పకుళం. P.O.

— అన్ని మందులషాపులలోను దొర్కును —

సాహిత్యగోష్ఠి

★★★ అశ్వఘోషుడు ★★★

❀❀❀ శ్రీ వై. ఏ. రమణారెడ్డి బి. కాం.

[పరయూనవనిలో పాటలీపుత్రము పడమరవారం దరూ, యూరగొట్టుచుండిరి. ఎందరో అలసి పోయి పడవలలో కట్టుచేసుచుండిరి. ఇరువురు మాత్రం సమాన వేగముతో వరి సేయుచుండిరి.]

ఇటులాశాపరిరంభణకిర్తియలు, వా
రేమాత్రిముల దగ్గ, కు
త్కంట సౌందర్యపు పెల్లువల్ గడచి, యు
త్సాహంబు రెట్టింపగా
అట్టినీర పరిశేష భూములకు, నీ
దక్షత్కొల్పిగాయిన్న, రం
గటివారల్ పరివారటించు, ప్రజలు
త్కంఠాన ఘోషింపగా.

అంగము పొంగులెత్త, వ్యాధ
యుంబున పెవ్వరు గెల్తురంచు, నా
పాంగణభూమిచేరిన్న, ప్రే
క్షాంగము తత్తర పెంచుచుండు, పా
ష్ట్రాంగుల జంటవోలె, పను
వచెప్పినించిరి; వారియొక్క వి
ద్యాంగ సువర్ణ కాంతులు, ప్రి
యామునే పవకోధగాఢ్వగన్.

ఎందరు రెందరోగలరు
యూరలు చేర్చినవార, లీపురం
బందున పూర్వ మెవ్వరిటు
లాధ్వతి వాహిని తీరరంబు, నా
వందరపాతికేళ్ళ పరి
హాసకులై పరిజ జూచుచుండ, నా
పండెపుగాండ్రు యిర్వురొక
పట్టున దాకిరి యేటిగట్టులన్.

వాహినీతటిచేరిన వారిజూడ
యువకుడొక్కండు వేరొండు యువతిమిన్న;
నెత్తిపైనుండి కారెడు నీటిబొట్లు
అలరె ముత్యాలదండలై గళములందు.

లలిత మనోజ్ఞ యౌవన, వి
లాసవికాసము లావ్యసీమలన్
తెలుగులు గుప్తరించి, కరు
స్నిగ్ధములై సుమనోహరంబులై
యలరు శరీర సౌష్ఠవము
కారకులెత్తగ, దాగియున్న, ప్రే
మలపులు తీపికోరికలు
శారసిలన్ విలుచుండి దివ్యరుచిన్.

దక్కొడినంబునందు రెంల
బర్వాణమందున వీరు వేరికే
దక్కొడ వారటన్న భ్రీమ
లిఖ్యముగాగ, పరస్పరంబు, స
మ్యక్కమనీయభావ ప్రేమ
యామృత దివ్య విలోకనంబులన్
కెక్కొసమండి దగావెదరు
ప్రేమ మనంబుల లేసెలారగన్.

అత్తరి తేరినట్టి ప్రజ
లందరు నక్కట సంభ్రమంబు తే
కత్తిగ వార్తభావ పుల
కిత్వతదేహులౌచు, నట్టి, లో
కోత్తరమైనవారు, సుధ
గోజ్వలమూర్తులు వీరటంచు, వా
రొత్తుగ జల్లివారు కుసు
మోర్క్సరమున్ చెలిపై, కుమారుపై.

(సశేషము)

★ ★ ★ ★ ★

సోరాబు

❀❀❀ శ్రీ శేషేంద్రశర్మ

[కథాబంధము: కిల్లవాటేనది. తేరుండలు చిందులాడుచుండెను. తార్తార పారశీక సేనలు విశాలమైన యుద్ధ క్షేత్రమందు వ్యూహములు తీరి నిలచియుండిరి. ఇరువాగులకేలియలో వృద్ధుండైన]

ఎఱకేయూయక చుక్కయూడిపడిన
క్లింతో జకోద్యేగిరులు
యిజువాగుల్ కలియంగ బోవు పెడ తా
సేతెంచి సేనల్ పసి
కరదండంబున తెక్కతొత్తి నిలుచం
బల్కంగ పేరాద్విపా;
యరిసేనాపతి గాంచి నిర్బెప్పలలా
ల్యారంభణోద్యోగముల్.

అద్భుత విశాలాంబక సి
సౌందర్యములతో విలోకనోత్సుకులై యా
కద్భుటలోకము గతల్లా
కోద్భుట కోలాహలముగ నున్నంత. తెగన్.

జరఠధ్వజనేపతి, అల
ధరణీపా మన, "పారశీక తాత్తరులారా,
అంబీరజారవారిమ
నుచుమామతమా సోరాబు కోరుచునిటులన్.

పగతులు! పెదరేనియు
మగటిమిగలవార లైన మానక నాతో
దిగు పెనగను జటలకిలనే
దిగుడెందు, ఏలల తెగి తెలియుము," దనిరన్.

తలిదుంగోళులు గొప్తిప్తపాత్రిద్ద గిలిగిం
తల్ పెట్టు, బల్యాన్ని జి
వ్వల కొల్కొంపగ మందుబోట్లు కొగలం
జొల్పారు తేజస్సులై,
కలప్రశ్నేకుని మండవిచి ఘన తె
ల్పంగిం బగ్రిభూతాన, న
ట్లలమున్ పాద్మ్యతమోడవిచి తెప తా
ర్తార్ సైన్యవారాశిలో.

తోలుకాడె వసమ వాపయు
తులకించెడు వారియెడేద తుటుములలో, దీ
నులబడ సోరలు తేహా
ఖిల భూరి క్రీడావాఖ్య గెలుపు దెలుపుమన్.

పలుపోట్లుగ గుర్రిమ్మ విలుచు వారల వారు
కాలూలు నగరంబు కదలివచ్చి,
మించిమిక్కొంచున్న రుంచు కొప్పుల సొప్పు
హిందూకుమదలంపు టిరుకు దార్ల
కెని చేయ చేయుగు చేమిం యఱ వెలుపువ
గడిది నీర్వట్టుకు గజ్జరంబు
చేని యుంచుకనోట నిడనొల్లకే, మెల్ల
మెల్లగా జనుతిలే మీద నొక్క
వృషుల హిమసంహతిని గన్న వేళ వారి
పాటి యొకడ తేనట్టి చేటి కోడు
చేయువిన్నంత పార్శ్వక వీరులందు
పోరు శ్వాసనిలంబులు గుటుకుచుంచు.

(సశేషము)

భావిఫలాలనుగూర్చి ఉచిత పరీక్షలు

ప్రశ్న లుగ్రాసి కాలము, మాసము తనకున్న, జనన తేది, యిది తెలిపిన యెడల 4 ప్రశ్నలకు ఉచితముగా సమాధానమివ్వబడును. పోస్టు ద్వారా ఖర్చులకు 0-6-6 పోస్టు బిళ్లలు పంపవలెను.

పాముకాటుకు, దెయ్యములు వగైరాలకు మంత్రచికిత్స చేయబడును.

మాంత్రిక చక్రవర్తి
రామానుజాచారి
లింగబలిజవీధి, నవాపేట—నెల్లూరు.

నెల్లూరు సబ్ జడ్జివారి కోర్టులో

O. S. 35 of 48 E P. 231 of 49

కాకాణి చంద్రశేఖరరెడ్డిగారు వగైరాలు —వాదులు.

(6) కుక్కల పోలిరెడ్డి (8) ఆ యర్ర వెంకయ (12) అన్నం వరసయ్య (16) ముత్యాల పోలయ్య (18) అంబటి ఆదెపరెడ్డి —ప్రతివాదులు.

యీ కేసులోని పై ప్రతివాదులు తాలూకు స్థిరాస్థి తే 19-6-1950 తేదిన నెల్లూరు జిల్లాకోర్టు ఆవరణంలో యేలం జరుగును. గనుక యిందుమూలముగా తెలుపడమైనది.

—వి. రామస్వామయ్య.
వాద్దుల అడ్వకేటు.

స్థిరాస్థి యేలము

కావలి డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో.

అసలు 380 / 1948, E. P. 35 / 1950

కర్నాటి నరసారెడ్డి, వింజమూరు తా॥ వుదయగిరి ... —వాది.

(1) జల్లెళ్ళ పెదకొండయ్య, (2) ఆ. కొండయ్య, వింజమూరు మజరా తేకులవారిపాలెం ... —ప్రతివాదులు.

ఈ కేసులో 2-వ ప్రతివాదికి తాలూకు పట్టికాఖలా స్థిరాస్తిని 26-6-1950 తేదిన కావలిలో స్థలమునందు ఏలం వేయబడును. నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు యిలాకా వుదయగిరి సబ్ రిజిస్ట్రారులో చేరిన వింజమూరు గ్రామంలో (8) 2 ప్రతివాదికి తాలూకు నెం 206 వ పట్టా చేను తోట సర్వే నెం 261/6 వ యం 0-38 ట్లు శిస్తు 0-5-0 లు గల భూమికి హద్దులు తూర్పు జల్లెళ్ళ నరసమ్మగారి కొండయ్యభూమి, దక్షిణం జల్లెళ్ళ చినకొండయ్య భూమి, పడమర జల్లెళ్ళ చెన్నయ్యభూమి వుత్తరం జల్లెళ్ళ కొండయ్యభూమి యీ హద్దులలోని పై భూమిన్ని యీ అయిటములకు పారుదలయ్యే, ధర్మయ్య భావిలో భావివృద్ధి వగయిరాలలో నీటిలో 1/4 భాగం హక్కున్నూ క్రయం 50-0-0. (9) డిటో గ్రామంలో 2 ప్రతివాది తాలూకు నెం 206 వ పట్టా తోట సర్వే నెం 162/5 వ యం 0-70 శిస్తు 1-12-0 లు గల భూమికి హద్దులు: తూర్పు యింటి పెదకొండయ్య భూమి, దక్షిణం రొడ్డులబాట, పడమర జల్లెళ్ళ చినకొండయ్యభూమి వుత్తరం జల్లెళ్ళ నరసమ్మగారి కొండయ్యభూమి. యీ హద్దులలోని, పై భూమిన్ని యిందుకు పారుదలయ్యే ధర్మయ్య భూమిలో బావి, వృద్ధి వగయిరాలలో నీటిలో 1/4 భాగం హక్కు క్రయం 60-0-0. (10) డిటో గ్రామంలో 2 ప్రతివాది తాలూకు మెట్ట యర్రచేను సర్వే 1096/1 వ యం 4-68 ట్లు శిస్తు 1-8-0 లు గల భూమికి హద్దులు తూర్పు దారి దక్షిణం అనాధీనం, పడమర గణపం చెన్నారెడ్డి భూమి, వుత్తరం గణపం పెదవోబన్న భూమి కొంతవరకు మాలెపాటి రాముడిభూమి. యీ హద్దులలోని పై భూమి క్రయం 35-0-0. (11) డిటో గ్రామంలో 2 ప్రతివాది తాలూకు నెం 254 వ పట్టా మెట్ట సర్వే నెం 2-3 వ యం 0-97 ట్లు శిస్తు 0-5-8 లు గల మామిడితోటకు హద్దులు. తూర్పు పంగాల కొండయ్య భూమి దక్షిణం బయ్యపరెడ్డి యల్లయ్య భూమి, పడమర చెన్న కేశవస్వామి భూమి, వుత్తరం జల్లెళ్ళ చెన్నయ్య, బయ్యపరెడ్డి కొంతవరకు భూమి యీ హద్దులలోని మామిడిచెట్లు, భూమిలోనున్నూ, భావిలో వచ్చిన 1/4 భాగము హక్కు క్రయం వ 82-0-0. (12) డిటో గ్రామంలో 2 ప్రతివాది తాలూకు శేషాద్రి తోట వురఫ్ ములుకువారి తోట సర్వే నెం 262 వ యం 4-50 ట్లులో 2-వ ప్రతివాదికి హక్కుగల యం 1-53 ట్లు పంపులు 5-కి. 1-వ ప్రతి యం 0-39 ట్లుకు హద్దులు: [తూ] భువనేశ్వరం నరసయ్యభూమి [ద] లక్ష్మమ్మభూమి [ప] హాకాని ధర్మంభూడి నందయ్యకొడుకు కొండయ్యభూమి [వు] భువనేశ్వరం వెంకటయ్యగారి, మాలె కొండయ్యగారిభూమి. యీహద్దులలోని యం 0-39 ట్లు.

2-వ ప్రతి యం 0-20 ట్లుకు హద్దులు: [తూ] ధర్మంభూడి నందయ్య, కొండయ్యభూమి [ద] బసిరా లక్ష్మమ్మభూమి [ప] ములుకువారిభావి [వు] జల్లెళ్ళ నరసింహయ్యభూమి. యీహద్దులలోని యం 0-20 ట్లు.

3-వ ప్రతి యం 0-39 ట్లుకు హద్దులు: [తూ] డొంక [ద] వాగు [ప] జల్లెళ్ళ కొండయ్యభూమి [వు] జల్లెళ్ళ చెన్నయ్యభూమి. యీహద్దులలోని యం 0-39 ట్లు.

4-వ ప్రతి యం 0-39 ట్లుకు హద్దులు: [తూ] జల్లెళ్ళ చినకొండయ్యభూమి [ద] వాగు [ప] ధర్మంభూడి నందయ్య కుమారుడు కొండయ్యభూమి [వు] జల్లెళ్ళ నరసయ్య కుమారుడు కొండయ్యభూమి. యీహద్దులలోని యం 0-39 ట్లు.

5-వ ప్రతి యం 0-15 ట్లుకు హద్దులు: [తూ] జల్లెళ్ళ నరసయ్యకుమారుడు కొండయ్య భూమి. [ద] ధర్మంభూడి నందయ్య కుమారుడు కొండయ్య భూమి [ప] చెక్కల రాముడిభూమి [వు] బావి. యీహద్దులలోని యం 0-15 ట్లు.

వుల్లి 5 ప్రతివాదులు విస్తీర్ణం యం 1-52 ట్లు భూములున్నూ, యీ భూములకు పారుదలయ్యే ములుకువారిభావిలో వచ్చిన 1-1/4 భాగం బావి, వృద్ధి వగైరాలలోనున్నూ నీటిలోనున్న హక్కు క్రయం రు 100/- లు.

—వేలంవాయిదా 26-6-50 తేది.

—యం. వెంకటనారాయణయ్య — వాది ప్లీడరు

నేటిరాత్రే 'మొదటిరాత్రి'

నెల్లూరు వినాయకలో

★

విజయవాడ — నరస్వతి
విశాఖపట్నం — నరస్వతి
గుంటూరు — నరస్వతి
కాకినాడ — శ్రీకృష్ణ
రాజమండ్రి — ఆశోక
ఏలూరు — పాండురంగ
భీమవరం — మారుతి
మచిలీపట్నం — బృందావనం
తెనాలి — లక్ష్మీనారాయణ
కర్నూలు — సాయిబాబా
కడప — కోవెక
అనంతపూరు — శారద
బెంగుళూరు — సాగర్, న్యూఎంపైర
మైసూరు — సీతా

15-6-50 నుండి

బళ్ళారి — విజయ్
నంద్యాల — వేషనల్

21-6-50 నుండి

సికింద్రాబాద్ — విక్టో

త్వరలో

విజయనగరం — కృష్ణా
గుంటూరు — శ్రీనివాస

★



★ వరలక్ష్మి
★ నారాయణరావు
★ శివరావు
★ ప్రకాశరావు

నటించారు

★

★

డిస్ట్రిబ్యూటర్స్

ఆంధ్ర, పీడెడ్ : నవయుగఫిలిమ్స్ — విజయవాడ

మైసూరు స్టేట్ : ప్రకాశ్ పిక్చర్స్ — బెంగుళూరుసిటీ

నైజాం : కర్ణాటకఫిలిమ్స్ లిమిటెడ్ — బెంగుళూరుసిటీ

మిగత వివరములకు

ప్రకాశ్ ప్రొడక్షన్స్ - శాస్తాం - మద్రాసు

Publisher & Managing Editor N. V. Rama Naidu Zamin Ryot Power Press, 170 Thipparajuvaripalem, Nellore.